


T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | ఆదివారం 15 -06-2025 | సంపుటి : 01 సంచిక :186 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# హైటెక్స్‌లో సినీ సందడి

## అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత
- సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్
- తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

**హైదరాబాద్,జూన్14(ఆకాంక్ష):** తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు

మిగతాది 2 లో...



# జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

## నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన



**న్యూఢిల్లీ,జూన్14(ఆకాంక్ష):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పటిష్ఠతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

# కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

## దానికోసం డబ్బులు వృధా చేయరాదు

## అన్నీ తానే అన్న కెసిఆర్ ఇప్పుడు కేబినేట్ అంటున్నారు

## విమర్శలు గుప్పించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని

**హన్మకొండ,జూన్14 (ఆకాంక్ష):** ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్



మిగతాది 2 లో...

# వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

## జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు



**హైదరాబాద్,జూన్14 (ఆకాంక్ష):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న కసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు.

మిగతాది 2 లో...

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు



మిగతాది 2 లో...

# బిఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే

## రేవంత్ సిఎంగా ఉంటేనే మేలు: కవిత

**హైదరాబాద్,జూన్14 (ఆకాంక్ష):** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక ఉద్యోగి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి ముందు ఆయన ఉద్యోగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆమె మీడియాతో చిట్ చాట్ సందర్భంగా, రేవంత్ రెడ్డికి పార్టీ అధినేతల అపాయింట్ మెంట్ దొరక్కట్లేదని తెలియజేశారు. బిఆర్ఎస్ మళ్లీ గెలవాలంటే రేవంత్ రెడ్డి సిఎంగా కొనసాగాలని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి తరపున పోరాటం చేశామని, ఈ నెల 17న మెదక్ లో బిసి రిజర్వేషన్లపై



మిగతాది 2 లో...

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ:కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం

- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జూన్14 (ఆకాంక్ష):** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను

మిగతాది 2 లో...

# కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేందప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటు–న్నారు. అందుబాటు–లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ చైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

# బిఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే

సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ధర్నాలు, రైల్ రోకోలు, అవసరమైతే బంద్ కు పిలుపు ఇస్తామని, ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని సూచించారు. నరేంద్రమోడీని కలిసిన సిఎం రేవంత్ రెడ్డి బిసి బిల్లు గురించి కనీసం అడగలేదని, బిజెపికి కూడా బిసిలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీసేలా పాఠ్యపుస్తకాలు మారుస్తున్నారని, కుమురంభీమ్ చిత్రపటం తొలగించి సైబర్ టవర్స్ ఫొటో ముద్రించారని కవిత మండిపడ్డారు.

# హైటెక్స్‌లో సినీ సందడి



విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సీఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు–లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

హైదరాబాద్,జూన్14 (ఆకాంక్ష): గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి–బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి–బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ–ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడి

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు–పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళు_న్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.




# విమానయాన రంగం పురోగమించాలి !



ఆకాంక్ష : అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి. విమనాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని వ ్ ం గి ం చా ల్సి వ చ్చి ం ది . మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమనాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి మున్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.

# తెలంగాణలో స్థానిక సందడి:మంత్రుల ప్రకటనలతో నేతల అలర్ట్

హైదరాబాద్,జూన్14 (ఆకాంక్ష): తెలంగాణలో స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలంటూ మంత్రులు అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. గెలిచేది తామేనని కూడా ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో జూన్, జూలై మధ్య ఎన్నికలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేలా లోలోపల వేగంగా పావులు కదుపుతున్నాయని అనుకోవచ్చు. ఇటీవల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క తదితరులు వరుస ప్రకటనలు చేస్తున్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల పేరుతో మంత్రులు జిల్లాల పర్యటనలు చేసేస్తున్నారు. ఇదంతా ఓ రకంగా ప్రజల్లో తమ బలాన్ని మరింత పెంచుకునేలాచేసే యత్నమని గుర్తించాలి. ఈ క్రమంలో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేకున్నా ఖాళీగా కూర్చునే ఆలోచనలో లేరు. పార్టీలన్నీ ఏదో ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళుతున్నాయి. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాయి. నేతలంతా ఏదో ఒక కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ కూడా నిత్యం కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతోంది. ఇలా జిల్లాలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ దీనిని బాగా ఉపయోగించుకుంటోంది. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టిస్తోంది. తెలంగాణ సస్యశ్యామలం కావడమే గాకుండా బంగారు తునకగా మారిందన్న ప్రచారంతో నేతలు, అధినేతలు తరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కూడా పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నేరుగా ఓటరు వద్దకు వెళ్లుతున్నాయి. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రజల మధ్య ఉంటూ తమ గెలుపునకు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రతిపక్ష ఆశావహులు సైతం గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో పల్లెల్లో స్థానిక ఉన్నికల హడావిడి కనిపిస్తోంది. నిత్యం ఎదో ఒక పార్టీ నేత, ఏదో ఒక కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వస్తున్నారు. తమ తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికి ఎన్నికల ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు తమ దూకుడును పెంచుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హడావిడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజా ప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విమర్శలు చేస్తున్నారు. మంత్రులు రెవెన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల్లో భాగంగా ఊరూవాడ చుట్టేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలతో భాగస్వామ్యమై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇకపోతే విపక్ష బిఆర్ఎస్ గతంలో కెసిఆర్ సర్కార్ చేపట్టిన పథకాలను వివరించడం, లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, సీఎం సహాయ నిధి వంటి పథకాలు అటకెక్కాయని విమర్శలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదకొండేళ్ల పాలనపై బీజేపీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. స్థానిక నేతలు నియోజకవర్గాల పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన అందిస్తోందని విమర్శిస్తూనే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. మొత్తంగా అన్ని పార్టీలు ఇప్పుడు ప్రజల్లో ఉంటున్నాయి. తమ ఘనతను చాటుతున్నాయి. తామే బెటర్ అని చెప్పుకుంటున్నాయి.

## సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక ఉద్యోగి...



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక ఉద్యోగి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి ముందు ఆయన ఉద్యోగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆమె మీడియాతో చిట్ చాట్ చేశారు.. రేవంత్ రెడ్డి పార్టీ అధినేతల అపాయింట్ మెంట్ దొరక్కట్లేదని తెలియజేశారు. బిఆర్ఎస్ మళ్లీ గెలవాలంటే రేవంత్ రెడ్డి సిఎంగా కొనసాగాలని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి తరపున పోరాటం చేశామని, ఈ నెల 17న మెదక్ లో బిసి రిజర్వేషన్లపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ధర్నాలు, రైల్ రోకోలు, అవసరమైతే బంద్ కు పిలుపు ఇస్తామని, ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని సూచించారు. నరేంద్రమోడీని కలిసిన సిఎం రేవంత్ రెడ్డి బిసి బిల్లు గురించి కనీసం అడగలేదని, బిజెపికి కూడా బిసిలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీసేలా పాఠ్యపుస్తకాలు మారుస్తున్నారని, కుమురంభీమ్ చిత్రపటం తొలగించి సైబర్ టవర్స్ ఫొటో ముద్రించారని కవిత మండిపడ్డారు.

## ఇకపై కాళేశ్వరం కోసం ప్రజాధనాన్ని ఖర్చు చేయొద్దు....



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దు అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కేంద్రప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

## రక్తదానం మహాదానం.... రాముద్రి గోవింద రావు




బొబ్బిలి(ఆకాంక్ష న్యూస్) : ప్రమాదానికి వ్యక్తి రక్త%శీ% పంచడం పునర్జన్మకు చల్లని దీవెనలాంటిదని, ప్రజా సంకల్ప వేదిక చైతన్య కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాముద్రి గోవింద రావు అన్నారు. ప్రపంచ రక్తదాన దినోసత్సవం సందర్భంగా మాట్లాడుతూ ప్రాణ రక్షణ సామాజిక సేవ విశి క్తణ ఇలా మానవ ప్రాణ దాతలు సాటి మనిషి తన వంతు భాద్యతగా గుర్తించాలన్నారు. అలుపెరగని స్పృహా తో విదిగా పాటించి రక్త దాత దినోసత్సవం జరుపుకొని ప్రతి ఒక్కరిలో నూతనోత్సవం నింపాలని, ప్రపంచ రక్తదాతకు వందనం తెలిపారు.

## నరసింహుని భక్తులందరికీ లడ్డూ ప్రసాదం



యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో మాదిరిగా భక్తులందరికీ శ్రీ స్వామి వారి ప్రసాదం పంపిణీ చేసే కార్యక్రమానికి శనివారం యాదగిరిగుట్ట శ్రీ నరసింహ స్వామి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ట్రయల్ రన్ గా 100 కిలోల లడ్డూ ప్రసాదం పంపిణీని మధ్యాహ్నం ఆరగింపు దర్శనానంతరం కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు స్వయంగా అనువంశిక ధర్మకర్త బి నరసింహ మూర్తి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో ఆరు రోజులు పులిహోర, శనివారం లడ్డూ ప్రసాదం పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పూజారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. బిజెపి నేతలకు నొప్పిలేస్తుంది



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్, బిజెపిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైరయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. రాష్ట్ర బిజెపి నేతలకు నొప్పిలేస్తుందని అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రాజెక్టులలో జరుగుతున్న నష్టాల మీద రాష్ట్ర బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో నష్టాలపై ఎలాంటి కమిషన్లు వేయదని.. విచారణ కూడా చేయదన్నారు. శ్రీశైలం సొరంగం కూలినా.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినా.. వట్టెం పంప్ హౌస్ మునిగినా.. కేంద్రం ఎందుకు కమిషన్లు పంపడం లేదని మాజీ మంత్రి ప్రశ్నించారు. వాటి మీద విచారణకు రాష్ట్ర బిజెపి నేతలు ఎందుకు డిమాండ్ చేయరని నిరంజన్ రెడ్డి నిలదీశారు

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి

**బ్రాహ్మణ పరిషత్ పాలకమండలిలో శ్రీ వైష్ణవులకు 50 శాతం డైరెక్టర్ పదవులు కేటాయించాలి...**

- తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర శాఖ ఆవిర్భావం సమావేశం లో డిమాండ్...
- తెలంగాణ శ్రీ వైష్ణవ జేఏసీ కన్వీనర్ గా పీచర కృష్ణ...
- తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం కన్వీనర్ గా డింగరి రవి...




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర శాఖ ఆవిర్భావ సమావేశం ఎస్ వి జి ట్రస్ట్ ఎల్బీనగర్ హైదరాబాదులో జరిగింది ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు హాజరైనారు జూన్ 1న జరిగిన శ్రీ వైష్ణవ సేవా సమితి తెలంగాణ ఎన్నికలలో జరిగిన అక్రమాలు అవకతకలపై మరియు ఒంటెత్తు పోకడలపై సమావేశం తీవ్ర నిరసనను తెలిపింది రాష్ట్రంలో శ్రీ వైష్ణవుల సంక్షేమానికై గాను గ్రామ మండల జిల్లా స్థాయిలో సభ్యత్వాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహించుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సంఘం నిర్మాణానికై పటిష్టతకై రాష్ట్ర శాఖకు తెలంగాణ శ్రీ వైష్ణవ జేఏసీ కన్వీనర్ గా పీచర కృష్ణ ను, తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం కన్వీనర్ గా డింగరి రవి లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కన్వీనర్స్ తో పాటు 20 మంది సభ్యులను వెంకటాచారి, తిరువరంగం ప్రబాకర్,రవి కిరణ్, అరుణ, పవన్ కుమార్, సిహెచ్ రమణ, కృష్ణమాచార్యులు, వామలై వాపు రంగాచార్య, డింగరి మధు తదితరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ఆచార్యులు లక్ష్మీనాథ ఆచార్యులు రామాచార్యులు తదితర పెద్దలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నూతనంగా నియామకం చేసే బ్రాహ్మణ పరిషత్ పాలకమండలిలో శ్రీ వైష్ణవులకు 50 శాతం డైరెక్టర్ పదవులు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేవాదాయ శాఖలో రాష్ట్ర వ్యాప్త ఆలయాలు ఆలయాల్లో సేవలందిస్తున్న అర్చక ఉద్యోగులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం పట్ల సమావేశం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ గృహాలలో శ్రీ వైష్ణవులకు అందిస్థాయిలో 10 శాతం ఇండ్లు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కన్నప్ప సినిమాలో పిలక గిలక సన్నివేశాలను తొలగించి బ్రాహ్మణ, శ్రీ వైష్ణవులకు మంచు మోహన్ బాబు క్షమాపణ చెప్పాలని సమావేశం డిమాండ్ చేసింది.

## రామగుండం పట్టణ అభివృద్ధికి రూ. 20 కోట్లు కేటాయింపు

గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) : రామగుండం నియోజకవర్గంలోని పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 20 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తెలిపారు. శనివారం రామగుండం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఇష్టగోష్టిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాత్కాలిక షెడ్లను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు స్పష్టం చేశారు. తత్కాలిక రేకుల షెడ్లతో పాటు వాటి వెనుక ఉన్న జెన్కో క్వార్టర్లను తొలగించనున్నట్లు తెలియజేశారు. ఈ ప్రదేశంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు పేర్కొన్నారు. ఇందులో చిరు వ్యాపారులకు తగిన ప్రాధాన్యతనిస్తూ స్థలాల కేటాయింపు జరుగుతుందని హామీ ఇచ్చారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వ్యతిరేకంగా వస్తున్న వదంతులను నమ్మవద్దని, వ్యాపారులు ఏ విధంగానూ అధులన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, అభివృద్ధి కార్యక్రమాలపై ఒక నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆర్యవైశ్యులతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేశారు. "ఆ సమాజానికి అన్యాయం జరగడం అంటే, నాకు నేరుగా జరిగిన అన్యాయమే," అని అన్నారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హిందూ స్మశానవాటిక అభివృద్ధి, పెద్ద చెరువు ఆధునికీకరణ, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, రూ. 60 లక్షలతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, రూ. 2 కోట్లతో డిజిటల్ లైబ్రరీ, హై స్కూల్ ఆధునిక భవనం, రైల్వే ఫ్లైఓవర్ విస్తరణ తదితర పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ పనుల ద్వారా రామగుండం పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈ విషయం తెలిస్తే ఉచిత వైఫై జోలికి వెళ్లరు

(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ పోలీసులు ఉచిత వైఫై వాడకంపై హెచ్చరికలు జారీ చేశారు. హ్యాకర్లు నకిలీ హాట్‌స్పాట్‌ల ద్వారా వ్యక్తిగత డేటాను దోచుకుంటారని.. దీనిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ చెల్లింపులు, బ్యాంక్ వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని ఉచిత వైఫై నెట్‌వర్క్‌లలో ఉపయోగించవద్దని తెలిపారు. లాగిన్ వివరాలు, ఖాతా సమాచారం వంటివి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఒక వీడియోను విడుదల చేసింది. సురక్షిత నెట్‌వర్క్‌లను మాత్రమే వాడాలని, %వ్పూచీ% ఉపయోగించాలని సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ మన దైనందిన జీవితంలో ఒక అంతర్భాగం. చాలా మంది ఉచిత వైఫై అందుబాటులో ఉందని విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే.. ఈ ఉచిత వైఫై వాడకం ద్వారా మీ వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ పోలీసులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. చిన్నపాటి కాఫీ షాపుల నుంచి షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల వరకు ఎక్కడ చూసినా ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సౌలభ్యం అనేకమందికి ఊరటనిస్తున్నా.. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఉచిత వైఫై..

ఉచిత వైఫై నెట్‌వర్క్‌లు అందించే సౌలభ్యం వెనుక పెద్ద సైబర్ ముప్పు పొంచి ఉందని తెలంగాణ పోలీసులు పదేపదే సూచిస్తున్నారు. హ్యాకర్లు తరచుగా నకిలీ ఉచిత వైఫై హాట్‌స్పాట్‌లను సృష్టించి, ప్రజల వ్యక్తిగత వివరాలను దొంగిలించడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ నకిలీ నెట్‌వర్క్‌లు చట్టబద్ధమైన వాటిలాగే కనిపిస్తాయి,




దీంతో వినియోగదారులు వాటిని నమ్మి సులభంగా కనెక్ట్ అవుతారు. ఒకసారి కనెక్ట్ అయిన తర్వాత, హ్యాకర్లు వినియోగదారుల బ్రౌజింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించవచ్చు, వారి ఫోన్లలలో మాల్ వేర్ వైరస్ ను పంపించవచ్చు. దీంతో.. సున్నితమైన డేటా చోరీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

### 15 ఏళ్ల తర్వాత కలిశారు.. క్షణాల్లోనే ఆ సంతోషం ఆవిరి..

తెలంగాణ పోలీస్ శాఖ తాజాగా ఒక వీడియోను విడుదల చేసి.. ఉచిత వైఫై హాట్‌స్పాట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. 'హ్యాకర్లే ఫ్రీ హాట్‌స్పాట్ ఆన్ చేసి వ్యక్తిగత వివరాలు దోచుకుంటారు' అని ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యంగా.. ఉచిత వైఫై నెట్‌వర్క్‌లను ఉపయోగిస్తున్నప్పుడు ఆన్‌లైన్ చెల్లింపులు చేయవద్దని పోలీసులు ప్రత్యేకంగా హెచ్చరించారు. ఇలా చేయడం వల్ల మీ లాగిన్ వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం, క్రెడిట్ కార్డ్ వివరాలు, ఇతర సున్నితమైన డేటాను కోల్పోయే ప్రమాదం ఉందని వెల్లడించారు.

### మిమ్మల్ని మీరు రక్షించుకోండి

సైబర్ నేరగాళ్ల నుంచి మీ వ్యక్తిగత సమాచారాన్ని, ఆర్థిక లావాదేవీలను రక్షించుకోవడానికి తెలంగాణ పోలీసులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. వాటిలో సురక్షిత నెట్‌వర్క్‌లు మాత్రమే ఉపయోగించండం. మీకు తెలియని, లేదా నమ్మశక్యం కాని ఉచిత వైఫై నెట్‌వర్క్‌లను ఉపయోగించవద్దు. పాస్‌వర్డ్ అవసరమయ్యే సురక్షిత నెట్‌వర్క్‌లను మాత్రమే ఎంచుకోండి.

### (వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్) ఉపయోగించండి:

పబ్లిక్ వైఫై ఉపయోగిస్తున్నప్పుడు VPN సేవలను వినియోగించడం ద్వారా మీ డేటాను ఎన్‌క్రిప్ట్ చేయవచ్చు. హ్యాకర్ల నుంచి రక్షించుకోవచ్చు. ఉచిత వైఫై ద్వారా బ్యాంకింగ్ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ కొనుగోళ్లు లేదా ఇతర సున్నితమైన ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించవద్దు. సురక్షితమైన మొబైల్ డేటా లేదా వ్యక్తిగత నెట్‌వర్క్‌లను ఉపయోగించండి. మీ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో 'ఆటో-కనెక్ట్ టు వైఫై' ఆప్షన్‌ను నిలిపివేయండి. ఇది మీ అనుమతి లేకుండా నకిలీ నెట్‌వర్క్‌లకు కనెక్ట్ అవ్వకుండా నిరోధిస్తుంది. మీ పరికరాల సాఫ్ట్‌వేర్‌ను, ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోండి. ఇది భద్రతా లోపాలను సరిచేస్తుంది. తెలంగాణలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ.. వ్యక్తిగత భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. అనుమానాస్పద కార్యకలాపాలు లేదా మోసాలను గుర్తించినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను (1930) సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.



# వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో టిడిపి పోటీ

## సంచలన వ్యాఖ్యలు చేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

(ఆకాంక్ష న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. తెలుగుజాతి సమగ్ర వికాసమే తమ పార్టీ లక్ష్యమన్నారు. అండమాన్‌లో సాధించిన విజయాలను ఉదహరిస్తూ.. పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తామని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన సమస్యలను అధిగమించి, తిరిగి బలపడతామని ధీమా వ్యక్తపరిచారు. ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో ఓట్ల చీలిక, కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 2041 నాటికి తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలనేదే తన ఆశయమని ఆయన పేర్కొన్నారు.



### తెలంగాణలో కూడా పోటీ చేస్తాం.. సీఎం చంద్రబాబు నాయుడు.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తిరిగి క్రియాశీలక పాత్ర పోషించనుందని, రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ తెలంగాణలో కచ్చితంగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాష్ట్రానికి చెందినది కాదని, తెలుగు జాతి సమగ్ర వికాసాన్ని ధ్యేయంగా పెట్టుకుని.. తెలుగువారు ఎక్కడ ఉన్నా వారిని బలోపేతం చేయాలనే ఆశయంతో స్థాపించబడిందని ఆయన పునరుద్ఘాటించారు. ఇది తెలంగాణలోని టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా.. రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై ఈ ప్రకటన ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న చర్చ మొదలైంది. చంద్రబాబు నాయుడు తన వ్యాఖ్యలలో తెలుగుదేశం పార్టీ స్థాపన వెనుక ఉన్న ప్రాథమిక సిద్ధాంతాన్ని గుర్తు చేశారు. పార్టీని స్థాపించినప్పుడు 'తెలుగు జాతి అభివృద్ధి' అనే నినాదంతో ముందుకు వచ్చామని, తెలుగువారు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా.. వారి ఆత్మగౌరవాన్ని, అభివృద్ధిని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని వివరించారు. 'తెలుగుదేశం పార్టీ పెట్టేందే తెలంగాణలో' అని ఆయన పేర్కొనడం, ఆ పార్టీకి తెలంగాణతో ఉన్న చారిత్రక బంధాన్ని తెలియజేస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత తాత్కాలికంగా ఎదురైన కొన్ని సమస్యల వల్ల తెలంగాణలో పార్టీ బలహీనపడిందని అంగీకరించినప్పటికీ.. వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అండమాన్ వంటి చిన్న ప్రాంతాలలో కూడా తమ పార్టీ మున్సిపల్ చైర్మన్‌ను గెలిపించిందని.. ఇది ఇతర రాష్ట్రాలలో విస్తరణకు ఉన్న అవకాశాలకు నిదర్శనమని చంద్రబాబు నాయుడు ఉదాహరించారు. పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించే ఆలోచన మొన్నటివరకు లేదని.. కానీ ఇప్పుడు పరిస్థితులను బట్టి పార్టీని విస్తరిస్తామని తెలిపారు. 2041 నాటికి తెలుగు జాతి ప్రపంచంలోనే నంబర్ 1 స్థానంలో ఉండాలనేదే తన ధ్యేయమని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలంగా ఉండటం కూడా ముఖ్యమని ఆయన పరోక్షంగా సూచించారు.

### టీడీపీ పునరాగమనం.. తెలంగాణ రాజకీయాలపై ప్రభావం

తెలంగాణలో టీడీపీ పోటీ చేస్తుందన్న చంద్రబాబు నాయుడు ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెళ్లడంతో రాజకీయ వాతావరణం మారింది. ఈ నేపథ్యంలో టీడీపీ మళ్లీ బరిలోకి దిగడం పలు విధాలుగా ప్రభావం చూపవచ్చు. టీడీపీ పోటీ చేయడం వల్ల ముఖ్యంగా హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలలో.. ఆంధ్ర సెటిలర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఓట్లు చీలే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ల ఓట్ షేర్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు సవాలు

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమ పట్టును బలంగా ఉంచుకోవాలని చూస్తున్నాయి. టీడీపీ పునరాగమనం ఈ రెండు పార్టీలకు కొత్త సవాలును విసురుతుంది. ఇదివరకు టీడీపీ ఓటు బ్యాంకుగా ఉన్న వర్గాలను తిరిగి తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తుంది. టీడీపీ రాకతో భవిష్యత్తులో రాజకీయ కూటములలో మార్పులు రావచ్చా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ, జనసేనతో కలిసి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో.. తెలంగాణలో కూడా అలాంటి కూటముల అవకాశం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది.

### తెలుగు ప్రజల సెంటిమెంట్..

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ కొంత బలహీనపడినప్పటికీ, ఇప్పటికీ దానికంటూ ఒక నిర్దిష్ట ఓటు బ్యాంకు.. ముఖ్యంగా కొన్ని సామాజిక వర్గాలలో ఉంది. చంద్రబాబు నాయుడు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన ఘన విజయం, ఆయన పాలనా దక్షత తెలంగాణ ప్రజల్లో కొంత ప్రభావాన్ని చూపవచ్చు. తెలంగాణలో టీడీపీ పునరాగమనం కేవలం ఎన్నికల్లో పోటీకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. టీడీపీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుంది, ఏ మేరకు విజయం సాధిస్తుంది అనేది కాలమే నిర్ణయించాలి. 2041 విజన్ తో చంద్రబాబు నాయుడు చూపుతున్న దీర్ఘకాలిక ప్రణాళిక, తెలంగాణలో పార్టీ పునరుజ్జీవానికి ఏ మేరకు ఉపయోగపడుతుందో చూడాలి.

# రైతులకు భారీ శుభవార్త..కొత్తవారికి రైతు భరోసా..

తెలంగాణ : తెలంగాణలో రైతు భరోసా నిధుల విడుదల త్వరలో జరుగుతుంది. గతంలో సహాయం అందని అన్నదాతలకు కూడా ఈసారి పథకం వర్తిస్తుంది. జూన్ 20లోగా కొత్తగా అర్హుల వివరాలను అధికారులు దస్త్రాల్లో నమోదు చేయనున్నారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో అదనంగా 24,403 మందికి పైగా లబ్ధిదారులు చేరతారు. ఈ నిధులు వానాకాలం సాగుకు తోడ్పడతాయి. ఈ ఆర్థిక సహాయం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద నిధుల విడుదలకు సన్నద్ధమవుతోంది. గత జనవరిలో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులకు యాసంగి పెట్టుబడి సాయం అందింది. అయితే, వివిధ కారణాల వల్ల గతంలో పథకం పరిధిలోకి రాని, లేదా సాంకేతిక సమస్యల వల్ల నిధులు అందని అన్నదాతలందరినీ ఈసారి చేర్చాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది. ఈనెల 20వ తేదీలోగా కొత్తగా అర్హుల వివరాలను అధికారిక రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. దీనితో.. వివిధ కారణాల వల్ల పెట్టుబడి సాయం నిలిచిపోయిన వారికి కూడా ప్రయోజనం అందేందుకు మార్గం సుగమమైంది. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, అర్హులైన రైతుల వివరాలను సేకరించి, భూభారతి పోర్టల్‌లోని సమాచారం ఆధారంగా వారి పేర్లను నమోదు చేయనున్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఖమ్మం జిల్లాలో 15,327 మంది, భద్రాద్రి జిల్లాలో 9,076 మంది రైతుల పేర్లు అదనంగా 'రైతు భరోసా' జాబితాలో చేరనున్నాయి. మొత్తంగా, ఈసారి 24,403 మందికి పైగా అదనపు అన్నదాతలకు వానాకాలం పంటల పెట్టుబడి సాయం అందనుంది. ఇది ప్రభుత్వ చిత్తశుద్ధిని, రైతన్నల సంక్షేమం పట్ల దాని నిబద్ధతను చాటుతుంది. ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ ఆదేశాల మేరకు 'రైతు భరోసా' పథకానికి అర్హుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో వేగంగా నమోదు చేస్తున్నారు. ఈ చర్య అనేక మంది అన్నదాతలకు సకాలంలో పెట్టుబడి సాయం అందడానికి దోహదపడుతుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జూలైలో జరగనున్న నేపథ్యంలో, రైతుల అసంతృప్తిని తొలగించి, వారిలో విశ్వాసాన్ని నింపడానికి ఈ నిధుల విడుదల కీలకమని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వ హామీల అమలు, రైతుల ఆర్థిక సాధికారత ద్వారా వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడవేయడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది. ఇదిలా ఉండగా.. రెండు మూడు రోజుల్లోనే రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత రైతుల ఖాతాల్లో ఈ డబ్బులను జమ చేయనున్నారు. కొత్తగా రికార్డుల్లో పేరు నమోదైన రైతులకు ఈ నెలాఖరులోగా రైతు భరోసా నిధులు జమ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రైతు భరోసా పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఎకరానికి రూ.12 వేలు అందిస్తుండగా.. దీనిని రూ.6 వేలు చొప్పున రెండు విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారు.




# జాతీయ రహదారిపై ఏందిరా నీ ట్రాక్టర్ స్టంట్లు..!



ఆకాంక్ష : ఇప్పటికే ఆ జాతీయ రహదారి అంటేనే వాహనదారులకు హడల్..! పగలు, రాత్రి తేడా లేకుండా నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ఓ ట్రాక్టర్ డ్రైవర్ చేసిన రచ్చ మామూలుగా లేదు. మిగతా వాహనదారులను తెగ భయాందోళనకు గురిచేసింది. జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండల పరిధిలో 44వ జాతీయ రహదారిపై ఓ ట్రాక్టర్‌తో ఓ యువకుడు ప్రమాదకర స్టంట్ చేశాడు. ఇప్పటికే ఆ జాతీయ రహదారి అంటేనే వాహనదారులకు హడల్..! పగలు, రాత్రి తేడా లేకుండా నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ఓ ట్రాక్టర్ డ్రైవర్ చేసిన రచ్చ మామూలుగా లేదు. మిగతా వాహన దారులను తెగ భయాందోళనకు గురిచేసింది. జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండల పరిధిలో 44వ జాతీయ రహదారిపై ఓ ట్రాక్టర్‌తో ఓ యువకుడు ప్రమాదకర స్టంట్ చేశాడు. మానవపాడు నుండి ఉండవల్లి వరకు నేషనల్ హైవేపై ట్రాక్టర్‌ను వేగంగా నడుపుతూ.. తాపీగా పడుకుని డ్రైవింగ్ చేశాడు. అలా ఏదో అలా చేసి ఇలా ఊరుకున్నాడు అనుకుంటే పొరపాటే. కిలో మీటర్ల దూరం అదే విధంగా పడుకుని డ్రైవింగ్ చేశాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ఒళ్లు గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. ఓ యువకుడు ట్రాక్టర్ డ్రైవింగ్ సీటు మీదుగా ఇంజిన్ కు ఉండే పెద్ద టైర్ పైన అటూ.. ఇటూ పడుకొని చేతులతో స్టీరింగ్ ను కంట్రోల్ చేశాడు. అయితే చెప్పుకోవడానికి, చూడడానికి ఇదంతా బాగానే ఉన్నా.. ప్రయాణిస్తున్న రహదారి దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన హైవేల్లో ఒకటి. పొడవైనది కూడా. ఈ జాతీయ రహదారి 44 జమ్మూ-కాశ్మీర్ లోని శ్రీనగర్ నుంచి తమిళనాడులోని కన్యాకుమారి వరకు విస్తరించి ఉంది. నిత్యం వాహనాలతో ఈ రహదారి రద్దీగా కనిపిస్తుంటుంది. ప్రతిరోజూ వివిధ కారణాలతో ఈ %చీఎ% 44 పై ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ యువకుని స్టంట్లతో తోటి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదం జరిగితే వేరే కానీ, ఇలాంటి చేష్టలతో ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడడం ఏంటి అని ఆశ్చర్యపోతున్నారు. సడన్ బ్రేక్ వేయాల్సి వస్తే, సదరు ట్రాక్టర్ డ్రైవర్ ఏం చేస్తాడని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వారితో రహదారులపై ప్రయాణించే వారు రిస్క్ లో పడతారని చెబుతున్నారు. డ్రైవింగ్ వచ్చు కదా అని రోడ్లపైకి రావడం కాకుండా ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండా ఉండేలా బాధ్యతగా ఉండాలని తోటి వాహనదారులు సూచిస్తున్నారు. ఇలాంటి స్టంట్లు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు. ఇక ఇంత ప్రమాదకరంగా ట్రాక్టర్ నడిపిన యువకుడు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ అధికారులు కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను బిగించండి...



ఓదెల,రిపోటర్, మహేందర్ : ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామంలో తేలికపాటి గాలికి చిన్న వర్షానికి మాటిమాటికి ఎస్సీ కాలనీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఫీజు కొట్టేస్తు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. కాలనీ వాసులకి విద్యుత్ సమస్య వలన కంటి నిండా కునుకు లేకుండా రాత్రిళ్ళు చిన్న పిల్లలు, విద్యార్థులకి ఆటంకం ఏర్పడుతుంది గ్రామ యువకులు ఫీజు వైరు వేస్తున్నప్పటికీ అధిక లోడుతో ట్రాన్స్ ఫార్మర్ మాటిమాటికి కొట్టేస్తుంది. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది తక్షణమే మా గ్రామ సమస్యని కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను బిగించి మా సమస్యకు పరిష్కారం చూపించగలరు.. గ్రామ యువకులు పల్లె రాకేష్ తదితరులు కోరూతున్నారు.

# అభివృద్ధి పథకాలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం...



గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) : రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం గోదావరిఖనిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్పొరేషన్, అంతర్గం, పాలకుర్తి మండలాల నుంచి పార్టీకి చెందిన ప్రధాన నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ు ముఖ్యంగా పింఛన్లు, ఇళ్ల నిర్మాణం, విద్యుత్, సాగునీరు, వైద్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచేందుకు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అదే విధంగా, రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యర్థుల విజయాన్ని ఖాయం చేయాలన్నది ప్రతి నాయకుడి బాధ్యతగా ఆయన గుర్తుచేశారు. పార్టీ విజయం అభివృద్ధికి బలాన్ని ఇస్తుందనీ, అందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొని పార్టీ విజయానికి తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు.

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : వర్షాకాలంలో పౌరులు అంటువ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. శనివారం నిర్వహించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా సంజయ్ గాంధీ నగర్, సంతోష్ నగర్ (8వకాలనీ) రామగుండం ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తను బయట పడవేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలి. నిలువ ఉన్న నీటిని తొలగించుకోవాలి" అని సూచించారు. అంటు వ్యాధులు, ప్రత్యేకించి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు మున్సిపల్ సిబ్బంది దోమల నివారణ కోసం రసాయనాల స్ప్రే, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేసే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, కిరణ్, మెప్మా సిఓలు శ్వేత, శమంత, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్పీలు, స్వశక్తి మహిళా సభ్యులు పాల్గొన్నారు. పౌరుల భాగస్వామ్యంతోనే శుభ్రత సాధ్యమని అధికారులు అన్నారు.



# తల్లికి వందనం హర్షనీయం



పులివెందుల జూన్ 14 (ఆకాంక్ష ): కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయడం అర్షనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టి ఏడాదిలోపు తల్లికి పథకం అమలు చేయడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు పోరాట కలుగుతుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పొందే కుటుంబాల విద్యార్థులకు ఈ పథకం వర్తించకపోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం మరోసారి పునరాలోచించుకోవాలని ఆయన కోరారు.

# మృతుని కుటుంబానికి నందిగామ ఉప సర్పంచ్ కాగిత ఆర్థిక సాయం



**పెడన, ఆకాంక్ష :** పెడన మండలం దావోజీ పాలెం దళిత వాడలో అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ కార్యకర్త కటెకల ఏబు అంత్యక్రియల నిమిత్తం నందిగామ గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ టిడిపి రాష్ట్ర సాధికార కమిటీ సభ్యుడు కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సాయాన్ని జర్నలిస్టు పుట్టి కృష్ణ ప్రసాద్ ఏబు కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉదయం దళితవాడ లో అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు నాగే శ్వరావు సానుభూతి తెలపగా కృష్ణ ప్రసాద్ పరామర్శించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఆకాంక్ష :** పల్లగిరి గ్రామం నందు శనివారం నాడు వేల్పుల సంగీతరావు కుమారునీ వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయవాడల ప్రెస్ క్లబ్ పై ఇరు పక్షాలు కలసి మాట్లాడుకోవాలి



**విజయవాడ, ఆకాంక్ష :** విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు న్యాయపోరాటం చేస్తున్న విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి ఆధ్వర్యంలో సమాచార శాఖ మంత్రి పార్థ సారధిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రెస్ క్లబ్ విషయంపై ఇరుపక్షాల కూర్చొని మాట్లాడుకోవాలని అందుకు మేము ఇరుపక్ష లను పిలుస్తామని అన్నారు. జర్నలిస్టులందరు కలసి ఉండాలని అన్నారు జర్నలిస్టు సంక్షేమ కోసం తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.ప్రెస్ క్లబ్ అందరిది అయితే విజయవాడ జర్నలిస్టులకు మేలు జరుగుతుందని, సమర్థమంతమైన నాయకత్వంలో జర్నలిస్టులకు భద్రత, సంక్షేమం ఏర్పడుతుందని విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు మంత్రికి వివరించారు.అందుకు స్పందించిన మంత్రి ఇరుపక్షాలను పిలవాల్సిందిగా అడిషనల్ సెక్రెటరీ అనిత కు ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు వీర్ల శ్రీరామ్ యాదవ్,కూర్మ ప్రసాద్ బాబు,కే.నమ్మయ్య,ఎ.వి.వి.శ్రీనివాసరావు,మండవెల్లి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బి.సి సంఘం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, హరిశంకర్ గౌడ్ లకు సంపూర్ణ మద్దతు తెలిపిన అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష :** శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బిసి సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని, తెలంగాణ బీసీ పోలిటికల్ జెఏసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ లని కలిసి బి.సి ఉద్యమాన్నికి సంపూర్ణ మద్దతుగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ డివిజన్ ల వారిగా కమిటి వేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. బీసీ ల రాజ్యాధికార కోసం చేసే పోరాటంలో మీరందరూ ముందు వరుసలో ఉండాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పోలిటికల్ జెఏసి నాయకులు బందారపు నర్సయ్య, బీసీ నాయకులు నిజాంపేట మాజీ ఎంపీటీసీ కె.సురేష్ యాదవ్, శేరిలింగంపల్లి మహిళా కో ఆర్డినేటర్ కె లలిత రాణి, శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు ఏం.నర్సింగ్ మదిరాజ్, కొండాపూర్ బీసి సంఘం అధ్యక్షురాలు బి.విజయలక్ష్మి, కొండాపూర్ ప్రధాన కార్యదర్శి వై రాజు, సెక్రెటరీ శ్రీనివాస్ ఎస్. 111డివిజన్ అధ్యక్షురా లు యు.సంగమ్మ, ఈసీ మెంబెర్ జి.మంగు బాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పుట్టా మహేష్ కుమార్

# బాసట:కొల్లేరు వాసులకు ఊరట

**కొల్లేరు సమస్యను గల్లీ నుంచి ఢిల్లీ వరకు తన వాణీ వినిపించిన ఎంపీ మహేష్ కుమార్..**

- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి సంకల్పించిన ఎంపీ మహేష్ కుమార్..
- సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ పర్యటనకు రావడంలో కీలకపాత్ర పోషించిన ఎంపీ మహేష్ కుమార్..
- సీఈసీ పరిశీలించే అంశాలపై తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమర్పించడానికి నివేదిక సిద్ధం చేసిన ఎంపీ మహేష్ కుమార్..





**ఏలూరు, ఆకాంక్ష :** సహజంగా ప్రజాప్రతినిధులు సమస్యలు వింటారు కాని పట్టించుకోరనే ప్రజల అపోహను చెరిపేస్తూ పరిష్కారానికి ఎంత దూరమైన వెళ్లి బాసటగా నిలుస్తారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నిరూపిస్తునారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి ఎంపీ మహేష్ కుమార్ సంకల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కొల్లేరు సమస్య పరిష్కారాన్ని కొలిక్కి తెచ్చేందుకు ఎంపీ మహేష్ కుమార్ అవిశ్రాంత ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

### హామీ ఇచ్చారు.. ఆచరణలో చూపారు..

కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆచరణలో చూపించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఏలూరు ఎంపీగా పోటీ బరిలో నిలిచిన పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2024 ఏప్రిల్ 2న కైకలూరులో జరిగిన సభలో కొల్లేరు ప్రాంత వాసుల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ ఘన విజయం సాధించిన సందర్భంగా 2024 జూలై 14న కైకలూరులో జరిగిన అభినందన సభలో కొల్లేరు పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు మరోసారి పునరుద్ఘాటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో 2025 జనవరి 25న కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో జరిగిన కొల్లేరు ప్రజల ఐక్యత సమావేశం సభలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### మాట ఇచ్చారు.. వెన్నంటే నిలిచారు.....

ఇచ్చిన మాట ప్రకారం 2025 ఫిబ్రవరి 4న కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ దేశ రాజధాని ఢిల్లీలో న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని 2025 ఫిబ్రవరి 07న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కొల్లేరు సమస్య పరిష్కారం పురోగతిపై 2025 ఫిబ్రవరి 17న ఏలూరు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కొల్లేరు ప్రాంత ప్రజల భయాందోళన దృష్ట్యా జిల్లా ప్రజా ప్రతినిధులతో పాటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాజధాని అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో 2025 ఫిబ్రవరి 24న జరిగిన సమావేశంలో పాల్గొని పరిస్థితి వివరించారు. ఈ సమావేశంలో కొల్లేరు ప్రాంత వాసులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా రాబట్టారు.



### లోక్ సభలో గళం వినిపించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్...

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా 2025 మార్చి 27న లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు ప్రాంత ప్రజల తరపున తన గళం వినిపించారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు అభివృద్ధికి సహకరించాలని లోక్ సభ వేదికగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని సమర్పించిన నివేదిక ఆధారంగా సుప్రీంకోర్టు మూడు నెలలు గడువు ఇవ్వడంతో కొల్లేరు వాసులకు ఊరటనిచ్చింది. ఇదే విషయాన్ని 2025 ఏప్రిల్ 17న పత్రికా ప్రకటన ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలియజేశారు.

### సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి సమగ్ర నివేదిక...

అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. అధికారుల సమాచారం మేరకు సోమవారం సీఈసీ ప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కానున్నారు. మంగళ, బుధవారాల్లో కొల్లేరు ప్రాంతంలో పర్యటించి నాలుగు అంశాలపై పరిశీలన జరపనున్నారు. సీఈసీ ప్రతినిధుల పర్యటన నేపథ్యంలో కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశు వుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని కోరుతూ సమర్పించడానికి అవసరమైన సమగ్ర నివేదికను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సిద్ధం చేయించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా ఈ నివేదికలను సీఈసీ ప్రతినిధులకు సమర్పించనున్నారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు. తమ సమస్యను ఆలకించడమే కాకుండా పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పర్యవేక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# కూటమి ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రతి గడపకు వివరించాలి:ఎమ్మెల్యే గద్దె రామమోహన్.

- డివిజన్ కమిటీల నియామకాన్ని త్వరగా పూర్తిచేయాలి
- డివిజన్ కమిటీలతో పాటుగా అనుబంధ సంఘాల కమిటీలను పూర్తిచేయాలి
- 6 డివిజన్‌ల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**పటమట, ఆకాంక్ష :** నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, చేసిన అభివృద్ధి గురించి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు తెలియజేయాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని 2,6,9.10,13,19 డివిజన్ల నాయకులతో డివిజన్ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీల విషయంపై సమావేశం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో పది మంది సభ్యులతో డివిజన్ కమిటీ నియమించాలని చెప్పారు. డివిజన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శితో పాటుగా ముగ్గురు కార్యనిర్వాహక కార్యదర్శులు, ముగ్గురు కార్యదర్శులు, కోశాధికారి ఒకరు ఇలా మొత్తం పది మంది సభ్యులతో డివిజన్ కమిటీలను నియమించాలని చెప్పారు.



వీరిలో రిజర్వేషన్లల్లో భాగంగా బీసీ - 1, ఎస్సీ - 1,మైనార్టీ - 1,మహిళ - 1 ఉండాలని చెప్పారు. అదే విధంగా 14 మంది సభ్యులతో డివిజన్ అనుబంధ విభాగాల కమిటీలను కూడా నియమించుకోవాలని చెప్పారు. తెలుగు యువత, ఐటీడీపీ, తెలుగు మహిళ, కల్చరల్, డాక్టర్స్ వింగ్, ఎస్‌హెచ్‌జీ గ్రూప్, ఎస్టీ విభాగం, మైనార్టీ, క్రిస్టియన్, బీసీ, ఎస్సీ విభాగం,టీఎన్‌టీయుసీ, దివ్యాంగుల విభాగం కమిటీలను కూడా నియమించుకోవాలని, అందుల్లో విభాగం అధ్యక్షుడితో పాటుగా ఉపాధ్యక్షులు%-%2, ప్రధాన కార్యదర్శి - 1, కార్యనిర్వాహక కార్యదర్శులు - 7, కార్యదర్శులు - 3లు ఉండాలని వివరించారు. రాష్టపార్టీ ఆదేశానుసారం వరుసగా 3 సార్లు డివిజన్ అధ్యక్ష పదవి చేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకుని మరొకరికి అవకాశం కలిపించాలని ఈ సందర్భంగా గద్దె రామమోహన్ కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి కాంతిశ్రీ, దాసరి గాబ్రియేలు, గద్దె ప్రసాద్, పడాల గంగాధర్‌లతో పాటు పలువురు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# మందుబాబులకు శుభవార్త.. కొత్త బార్లు వచ్చేశాయ్..



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గ్రేటర్ పరిధిలో 24 కొత్త బార్‌లకు అనుమతి లభించింది. నిన్న జరిగిన డ్రా ప్రక్రియ ద్వారా విజేతల వివరాలను జాయింట్ కమిషనర్ శాస్త్రి ప్రకటించారు. ఈ 24 లైసెన్స్‌ల కోసం 3,525 దరఖాస్తులు వచ్చాయి. ఇది భారీ స్పందనను సూచిస్తుంది. విజేతలు తొంభై రోజుల్లోగా నిబంధనలకు అనుగుణంగా తమ బార్లను ప్రారంభించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడంతో పాటు, నగరంలో వినోద ఎంపికలను విస్తరిస్తుంది.

### కొత్త బార్లు వచ్చేశాయ్..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆహ్వానించిన బార్ లైసెన్స్ దరఖాస్తు ప్రక్రియ పూర్తి కావడం, నూతన లైసెన్సుల కేటాయింపు రాష్ట్ర ఆతిథ్య రంగంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 కొత్త బార్‌లు ఏర్పాటు కానున్నాయి. లైసెన్స్ విజేతల వివరాలను జాయింట్ కమిషనర్ శాస్త్రి నిన్న ప్రకటించారు. ఈ ప్రక్రియకు అసాధారణ స్పందన లభించినట్లు తెలియజేశారు. ఇది ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చడంతో పాటు, వినియోగదారులకు కొనుగోలు చేసేందుకు ఎక్కువ బార్లు అందుబాటులో ఉండనున్నాయి.

### గ్రేటర్ హైదరాబాద్‌కు 24 నూతన బార్‌లు

నిన్నటి డ్రా ప్రక్రియ ద్వారా.. గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రాంతంలో 24 నూతన బార్ లైసెన్సులు కేటాయించబడ్డాయి. ఈ 24 కొత్త బార్ లైసెన్స్‌ల కోసం ఏకంగా 3,525 దరఖాస్తులు అందినట్లు జాయింట్ కమిషనర్ శాస్త్రి వెల్లడించారు. విజేతలు తమ నూతన బార్‌లను 90 రోజుల్లోగా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ గడువు పాటించకపోతే లైసెన్సులు రద్దు అయ్యే అవకాశం ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని ఈ 24 బార్‌లు నగర నైట్‌లైఫ్‌కు, వినోద రంగానికి నూతన శోభను తీసుకువస్తాయి. ఇది పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదపడుతుంది. కొత్త వ్యాపారాలు ప్రారంభం కావడంతో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతన బార్ల కేటాయింపు ప్రక్రియ ఇటీవల ముగిసింది. రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయ వనరులను సమకూర్చడానికి, మద్యం లభ్యతను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఈ దరఖాస్తులను ఆహ్వానించింది. ఎవరైనా సరే, నిర్దేశిత అర్హతలను కలిగి ఉంటే.. బార్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ప్రక్రియను సరళీకరించారు. ఈ విధానం చిన్న, మధ్యస్థాయి పెట్టుబడిదారులకు కూడా అవకాశం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియ ద్వారా గణనీయమైన మొత్తంలో రెవెన్యూను ఆశిస్తోంది. ప్రతి దరఖాస్తుకు ఒక నిర్ణీత రుసుము, లైసెన్స్ లభించిన వారికి ఏటా చెల్లించాల్సిన ఫీజులు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతాయి. ఈ అదనపు నిధులు రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాల అమలుకు ఉపయోగపడతాయి. ముఖ్యంగా.. పెరుగుతున్న పట్టణీకరణ, వినియోగదారుల అలవాట్లలో మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. ప్రభుత్వం మద్యం పాలసీని కఠినంగా అమలు చేయడంతో పాటు, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడానికి కూడా ప్రయత్నిస్తోంది. నూతన బార్‌లకు లైసెన్సులు జారీ చేయడం ద్వారా, మద్యం అమ్మకాలను నియంత్రిత మార్గాల్లోకి తీసుకువచ్చి, పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందించడంతో పాటు.. చట్టవిరుద్ధ కార్యకలాపాలను తగ్గిస్తుంది. ఇక వీటితో పాటు.. త్వరలో తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# నాన్నపై ప్రేమ ఒక్కరోజేనా..
# వాట్సాప్ స్టేటస్ పెడితే సరిపోతుందా

**హైదరాబాద్ :** హైదరాబాద్ కు చెందిన ఇద్దరు స్నేహితులు రమేశ్ అండ్ సురేశ్ ఒక దగ్గర కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ ఉండగా.. నేడు ఫాదర్స్ డే అని అందులో రమేశ్ అంటాడు. ఏముందిలేరా.. ప్రతీ సంవత్సరం వచ్చే ఫాదర్స్ డేనే కదా వాట్సాప్ స్టేటస్ పెడితే సరిపోతుందిలే అని సురేశ్ అంటాడు.. దానికి రమేశ్ ఒప్పుకోలేదు. ఒక్క స్టేటస్‌తో సరిపెట్టే బంధం కాదురా.. నాన్నపై ఉన్న ప్రేమ.. అంటూ ఇలా చెప్పుకొచ్చాడు. ‘ఏమో... నాన్నంటే అంతేనేమో... నా చిన్నప్పుడు నాకు నాన్న అంటే ఎప్పుడూ ఒకటే అనిపించేది %-% ఒక దూరం. బాల్యం నుంచి నాన్న అంటే కేవలం పని, కఠిన క్రమశిక్షణ, అప్పుడప్పుడు వెలువడే కోపాలు మాత్రమే నా మదిలో మెదిలేవి. “నాన్నంటే అంతేనేమో... నాన్నైతేనే ఇలా ఉంటాడేమో,” అని అనుకునేవాడిని. ఆయన ముఖంపై చిరునవ్వులు తక్కువ, ఆటపాటలు అంతకంటే తక్కువ. పొద్దున్నే లేచి ఆఫీస్‌కు పయనం, రాత్రి పొద్దుపోయి తిరిగి రావడం. వచ్చాక కూడా ఏదో ఒక న్యూస్ పేపర్ చదువుతూ మునిగిపోయేవారు. తనతో ఆడుకోమని అడిగితే “పని ఉందిరా” అనే ఒక్క సమాధానం వచ్చేది. పాఠశాలలో స్నేహితుల నాన్నలు వాళ్లతో ఆడుకోవడం చూసినప్పుడు నా గుండె లోతుల్లో ఏదో తెలియని బాధ కలిగేది. అప్పుడు నా నాన్న ఎందుకు అలా ఉంటాడో అర్థం కాలేదురా!’



### కనిపించని ప్రేమ, విలన్ వేషం.. ఆ బాల్యపు అమాయకత్వం..

‘నిజంగారా సురేశ్, అప్పుడు నాకు “తన పిల్లలు జీవితంలో ఒక మంచి స్థానంలోకి వచ్చే వరకు ప్రేమను దాచుకొని విలన్ లా నటించే రియల్ హీరో నాన్న” అనే వాక్యం బొత్తిగా బోధపడలేదు. నాన్న ఎందుకు తన ప్రేమను లోలోపల దాచుకుంటాడు? ఎందుకు నా దృష్టిలో ఒక విలన్ లా కనిపించేందుకు ప్రయత్నిస్తాడు? అని ఆ రోజుల్లో తల పట్టుకునేవాడిని. అమ్మ ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడేది, ప్రేమగా దగ్గరికి తీసుకునేది. నాన్నేమో చాలా గంభీరంగా ఉండేవాడు. ఎందుకు అలా ఉంటాడో నా అమాయకత్వానికి పట్టుబడలేదురా,’ తన చిన్ననాటి గందరగోళాన్ని గుర్తుచేసుకుంటూ చెప్పాను.

### చావు అంటే ఇంతేనా.. స్మశానం చెప్పిన సమాధానం.. గిల్లేలా కాదు గూబగుయ్ మనేలా

‘అప్పుడు నాకు ఒక విషయం గుర్తుకు వచ్చింది... ఒక కూతురు తన తండ్రి గురించి చెప్పిన మాటలు: “నాకు నాన్న కంటే సాయంత్రాలంటే చాలా ఇష్టం అని... ఎందుకంటే... నాన్న బొమ్మలు మాత్రమే తెస్తాడు, కానీ సాయంత్రం మా నాన్నను తీసుకొస్తుంది అని.” నా చెల్లి లత కూడా అచ్చం ఇలానే ఆలోచించేదిరా. నాన్న ఎన్ని ఆటవస్తువులు తెచ్చినా, ఎన్ని తీపి పదార్థాలు ఇచ్చినా, సాయంత్రం నాన్న ఇంటికి వచ్చి తనతో ఓ రెండు నిమిషాలు మాట్లాడితే చాలు అనుకునేది. నాన్న తెచ్చే బహుమతుల్లో ఆనందం కంటే, నాన్నతో గడిపే ఆ కొద్దిపాటి సమయానికే మేము ఎక్కువ విలువనిచ్చేవారం. అప్పుడు ఆయనకు ఆ సమయం దొరికేది కాదురా! మా బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం కష్టపడే ఆ తండ్రికి తన ప్రేమను వ్యక్తపరిచే సమయం కూడా దొరకలేదేమోనని ఇప్పుడనిపిస్తుంది సురేశ్.’

### జీవితం నేర్పిన పాఠాలు..

‘కాలం తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోయిందిరా. నేను పెద్దయ్యాను, ఉన్నత చదువుల కోసం, ఉద్యోగం సంపాదించుకోవాలనే తపనతో నగరానికి వెళ్లాను. అప్పుడు నా జీవితంలో “ఓ సారి కింద పడి చూడు... నిన్నెత్తడానికి ఒక చేయి కూడా ముందుకు రాదు... ఓ సారి ఎగిరి చూడు... నిన్ను దించడానికి కొన్ని వందల చేతులు ముందుకొస్తాయి...” అనే మాటలు చాలాసార్లు అనుభవమయ్యాయిరా సురేశ్. నేను ఉద్యోగం కోసం పడిన కష్టాల్లో, ఎదుర్కొన్న అవమానాల్లో ఎవరూ నాకు తోడు నిలవలేదు. నా కాళ్ల మీద నేను నిలబడటానికి చేసిన ప్రతీ ప్రయత్నంలోనూ అడుగడుగునా అడ్డంకులే దర్శనమిచ్చాయి. అలాంటి క్లిష్ట సమయాల్లో నాన్న... నాకు ఏ కష్టం వచ్చినా, ఎక్కడ అలిసిపోయినా, నిశ్శబ్దంగా తన చేయి అందించి నన్ను పైకి లేపేవాడు. డబ్బు అవసరమా? ధైర్యం కావాలా? లేక ఓ మాట ఓదార్పు కావాలా? నాన్న ఎప్పుడూ సంసిద్ధంగా ఉండేవాడు. ప్రపంచం నన్ను కింద పడేసి చూసి నవ్వుకుంది. నాన్న మాత్రం తన సర్వస్వాన్ని ఒడ్డి మరీ నన్ను పైకి లేపడానికి పోరాడేవాడురా సురేశ్.’

### కడుపు కట్టుకొని చదివించింది కడుపు నింపాలని కాదు... ఆ తండ్రి ఆవేదన..

‘మా నాన్న తన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పక్కన పెట్టి, నన్ను, లతను కష్టపడి చదివించారు. ఆ రోజుల్లో నాన్న అన్న మాటలు ఇప్పుడు నా చెవుల్లో స్పష్టంగా మారుమోగుతున్నాయి. “కడుపు కట్టుకొని చదివించేది మా కడుపు నింపాలని కాదు బిడ్డ... నీ కాళ్ల మీద నువ్వు నిలబడాలని నా లాగా నువ్వు కూడా ఇంకొకడి దగ్గర చేయి చాపకూడదు” అని ఆ తండ్రి ఎంత ఆవేదన చెంది ఉంటాడో! నిజమేరా, నాన్న ఎప్పుడూ మమ్మల్ని పెంచినందుకు బదులుగా ఏదైనా ఆశించలేదు. ఆయన ఆశించింది ఒక్కటే %-% మేము ఆత్మాభిమానంతో, స్వతంత్రంగా జీవించడం. ఆ రోజుల్లో ఆయన పడిన అపారమైన కష్టం, చేసిన అద్భుత త్యాగం, అనుభవించిన అంతర్గత ఆవేదన ఇప్పుడు నాకు స్పష్టంగా అర్థమవుతున్నాయి. తన పిల్లలకు ఒక మెరుగైన భవిష్యత్తును అందించడమే ఆయన జీవిత ధ్యేయమని గ్రహించాను సురేశ్.’

### తండ్రి స్థానం నేర్పిన అద్భుత పాఠం..

‘తర్వాత నాకు పెళ్లి అయ్యింది సురేశ్. నేను కూడా తండ్రిని అయ్యాను. అప్పుడు మా నాన్న స్థానం ఎంత గొప్పదో నాకు అర్థం కావడం మొదలైంది. “కోరికలు కోరే కొడుకు స్థానం నుంచి కోరికలు తీర్చే తండ్రి స్థానానికి వచ్చినప్పుడే తెలిసొస్తుంది... నీ కోరిక తీర్చలేకపోయినందుకు నీ తండ్రి ఎంత కుమిలిపోయేవాడని.”నా కొడుకు అడిగిన బొమ్మను కొనివ్వలేకపోయినప్పుడు నా గుండెల్లో ఏదో తెలియని బాధ, ఒక చిన్న అసంతృప్తి. అప్పుడు నాకు గుర్తుకు వచ్చిందిరా.. నేను చిన్నప్పుడు అడిగిన సైకిల్ కొనివ్వలేకపోయినందుకు మా నాన్న ఎంత కుమిలిపోయి ఉంటాడో! ఆ ఒక్క క్షణం నాన్న ప్రేమలోని గొప్పతనం, ఆయన చేసిన త్యాగం, ఆయన అనుభవించిన నిస్సహాయత నాకు పూర్తిగా బోధపడ్డాయి.’

### నెలరోజుల్లో ‘అమ్మా’యి పెళ్లి.. పోస్టాఫీస్ దగ్గర నాన్న నిరీక్షణ.. 30 ఏళ్ల నాటి ప్రేమలేఖ

ఏ తండ్రైనా.. 30 ఏళ్ల వయసులో కష్టపడుతున్నాడు అంటే... పిల్లలు జీవితం బాగుండాలని... 60 ఏళ్ల వయసులో కూడా కష్టపడుతున్నాడు అంటే పిల్లలు బాగా చూసుకోలేదని అర్థం.” సురేశ్, నేను ఈ మాటలను విన్నప్పుడు నా నాన్నే గుర్తొచ్చారు. 30 ఏళ్ల వయసులో మా నాన్న పడిన కష్టం నా కోసం, లత కోసం. 60 ఏళ్లు దాటినా, ఉద్యోగ విరమణ చేసినా, ఏదో ఒక పని చేస్తూనే ఉంటారు. “మా కోసం కష్టపడకు నాన్న,” అని మేము అడిగితే, “నాకు ఖాళీగా ఉండటం అలవాటు లేదురా,” అని చిరునవ్వు నవ్వుతారు. అది నిజంగా ఖాళీగా ఉండలేక కాదు సురేశ్, మాకు ఏదైనా అవసరమైతే తాను ఉండాలి, మేము ఎవరి ముందూ చేయి చాపకూడదు అనే తపన. తన పిల్లల భవిష్యత్తు బాధ్యతలను తన భుజాలపై వేసుకుని, నిరంతరం శ్రమించే అలుపులేని సైనికుడు నాన్నరా.’ ‘నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువేరా సురేశ్. ఆయనొక నిశ్శబ్ద కవి, నిస్వార్థ యోధుడు. తన ఆనందాన్ని, ఆరోగ్యాన్ని పక్కన పెట్టి, తన పిల్లల చిరునవ్వు కోసమే బతికే ఒక గొప్ప వ్యక్తి. ఆయన ప్రేమకు కొలమానం లేదురా. ఈ ఫాదర్స్ డే సందర్భంగా, నాన్న ప్రేమను గుర్తించి, ఆయన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి బిడ్డ తమ తండ్రికి అండగా నిలవాలని ఆశిద్దాం. నాన్నకు ప్రేమతో ఒక గట్టి కౌగిలింత ఇవ్వురా సురేశ్. ఆయన ఆనందానికి అదే గొప్ప బహుమతి అని రమేశ్ చెప్పాడు. దీని తర్వాత సురేశ్ కళ్ళలో కూడా ఏదో తెలియని భావన. నాన్న అంటే ఏమిటో అప్పుడు అతనికి పూర్తిగా బోధపడినట్లు కనిపించాడు. “నాన్నపై ప్రేమ ఒక్క రోజులో చూపించేది కాదు.. ప్రతీ రోజు స్మరించుకుంటూ.. నాన్ననే దైవంగా భావించి.. ఏ కష్టమొచ్చిన వెన్నంటి ఉండటమే.. మనం నాన్నకు ఇచ్చే అసలైన గౌరవం’

# ఆన్‌లైన్‌లో ట్యాబ్ ఆర్డర్ చేశారు.. కట్ చేస్తే, పార్శిల్ ఓపెన్ చేసి చూడగా మైండ్ బ్లాంక్..




**ఆకాంక్ష :** కాలం మారింది.. అరచేతిలో ప్రపంచం.. ఏది కావాలన్నా.. ఏ వస్తువు మన దగ్గరకు రావాలన్నా.. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడమే.. అలా బుక్ చేయడమే ఆలస్యం.. ప్రతిదీ మన దగ్గరకు వచ్చేస్తుంది.. కానీ.. ఇక్కడ ఇంకో విషయం ఉంది.. అసలా..? నకిలీనా..? తక్కువ ధరకు లభిస్తుంది అంటే.. అది కొంచెం ఆలోచించాల్సిన విషయమే.. తొందరపడి బుక్ చేశామో అంతే సంగతులు.. ఫైనల్‌గా మనం మోసపోయినట్లే.. అలా.. ఆన్‌లైన్‌లో ఓ వస్తువు ఆర్డర్ పెట్టిన వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది.. ట్యాబ్ ఆర్డర్ చేస్తే.. లైఫ్‌బాయ్ సబ్బులు ఇంటికొచ్చాయి.. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో చోటు చేసుకుంది.. వివరాల ప్రకారం.. కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న సుబ్బారావు అనే వ్యక్తి తన భార్య కోసం ట్యాబ్‌ను అమెజాన్‌లో ఆర్డర్ పెట్టాడు. వారం రోజుల తర్వాత ఇంటికి వచ్చినటువంటి ఆర్డర్ ఓపెన్ చేయగా అందులో ట్యాబ్ కి బదులు లైఫ్ బాయ్ సబ్బులు కనిపించాయి.. దీంతో కస్టమర్ ఒక్కసారిగా కంగుతిన్నాడు. తన భార్య యూట్యూబ్‌లో వీడియోస్ చేసుకుంటుందని సుబ్బారావు అనే వ్యక్తి అమెజాన్ లో ఓ ట్యాబ్ (%ఖుఎ%) ని బుక్ చేశాడు.. ఆ %ఖుఎ% ధర 18,000.. మూడు రోజుల తర్వాత అమెజాన్ నుంచి ఓ ఆర్డర్ వచ్చింది.. సరే, ఆర్డర్ పెట్టిన టాబ్ ఆర్డర్ వచ్చిందని సంతోషంగా రిసీవ్ చేసుకున్నాడు సుబ్బారావు%ా% తీరా ఆర్డర్ని ఓపెన్ చేసి చూడగా షాక్ కి గురయ్యారు. ఆర్డర్ బాక్స్‌లో నాలుగైదు లైఫ్ బాయ్ సబ్బులతోపాటు మొబైల్ ఫోన్లకు సంబంధించినటువంటి బాక్సులను ఆర్డర్ ప్యాక్‌లో పెట్టారు. ఇది చూసినటువంటి కస్టమర్స్ ఒకసారి గా షాక్‌కి గురయ్యారు.. ఈ విధంగా గతంలో కూడా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి వాటిలో ఆర్డర్ పెట్టినటువంటి వస్తువులు స్థానంలో ఇతర వస్తువులను పెట్టి కస్టమర్లను మోసాలకు పాల్పడిన ఘటనలు చాలానే ఉన్నాయి.. దీనిపై ఫిర్యాదు చేస్తామని కస్టమర్ వెల్లడించారు.

# హైదరాబాద్ శివారులో చిరుత సంచారం



**సంగారెడ్డి ఆకాంక్ష :** సంగారెడ్డి జిల్లాలో చిరుత సంచారం కలకలం రేపుతోంది. కల్హేర్ మండలంలోని బీబీపేట్ గ్రామంలో స్థానికులకు చిరుతపులి కనిపించింది. అయితే, స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యుడు గుండు మోహన్ ఇంట్లోకి శనివారం ఉదయం ఓ చిరుత చొరబడింది. ఈ చిరుత వారి కంపౌండ్‌లో అటూ ఇటూ తిరుగుతూ ఉన్న దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. అయితే ఇంట్లో చిరుతపులిని చూసి గండు మోహన్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఎక్కడి పనులు అక్కడే వదిలేసి వెంటనే ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీసి ఇంటికి తాళం వేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఇక ఇంట్లోని కంపౌండ్‌వాల్‌లో ఉన్న చిరుతను తరిమేందుకు గట్టిగా శబ్దాలు చేశారు. ఒక్కసారిగా ఎక్కువ మంది జనాన్ని చూసి భయపడిపోయిన చిరుత వెంటనే అక్కడి నుంచి పారిపోయింది. అయితే గ్రామంలో చిరుత సంచారాన్ని కళ్లార చూసిన స్థానికుల గుండెల్లో భయం చేరుకుంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఒంటరిగా బయటకు వెళ్లాలంటే వణికిపోతున్నారు. వీలైనంత త్వరగా చిరుతను పట్టుకొని తమను కాపాడాలని అటవీశాఖ అధికారులును కోరుతున్నారు స్థానికులు. బాధితుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు గ్రామస్తులకు ధైర్యం చెప్పారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి చిరుతను పట్టుకునేందుకు చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు.

# మహిళ మర్డర్ మిస్టరీ వీడింది.. చంపింది ఎవరో కాదు..ఇంట్లో వ్యక్తే



**వరంగల్ :** వరంగల్‌లో జరిగిన ఓ వృద్ధురాలి మర్డర్ మిస్టరీని పోలీసులు చేధించారు. కొడుకే సవతితల్లిని హత్య చేసినట్లుగా గుర్తించారు.. ఆస్తి వివాదమే హత్యకు కారణమని తేల్చిన పోలీసులు నిందితుడని అరెస్టు చేసిన రిమాండ్‌కు పంపారు. ఈ హత్య హనుమకొండ శివారులోని పెగడపల్లి గ్రామంలో జరిగింది.. రెండు రోజుల క్రితం సరోజన అనే మహిళ పై గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడిచేసి అతికిరాతంగా నరికిచంపారు. వృద్ధురాలిని ఎవరు చంపి ఉంటారో విచారణ చేపట్టిన పోలీసులు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.. చివరకు కొడుకే ఆస్తికోసం పథకం ప్రకారం సవతి తల్లిని హత్య చేశాడని గుర్తించారు.. నిందితుడు జైపాల్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆస్తి కోసం సవతితల్లి పట్ల కొడుకు ప్రవర్తించిన తీరే ఈ హత్యకు కారణమని పోలీసులు గుర్తించారు.. నిందితుడు జైపాల్ రెడ్డి తల్లి వనమ్మ అతని చిన్నతనంలోనే చనిపోయింది.. ఆ తర్వాత తండ్రి శ్రీనివాసరెడ్డి సరోజన అనే మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు.. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. మొదటిభార్య కొడుకు జైపాల్ రెడ్డి పట్ల పట్టింపు లేకపోవడంతో ఈ కుటుంబంలో కలహాలు కొనసాగుతున్నాయి. తండ్రి శ్రీనివాస్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తిలో మూడున్నర ఎకరాలు తన ఇద్దరు బిడ్డల పేరిట రాసి ఇచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. మిగిలిన కొంతభాగం భూమి కనీసం తనకు కౌలు చేసుకోవడానికి కూడా సవతి తల్లి అంగీకరించకపోవడంతో కక్షపెంచుకున్న జైపాల్ రెడ్డి సవతితల్లిని పక్కా ప్లాన్ ప్రకారం గొడ్డలితో నరికి చంపినట్లు పోలీసులు గుర్తించారు. హత్య అనంతరం పరారీలో ఉన్న జైపాల్ రెడ్డిని పోలీసులు అరెస్టుచేసి మీడియా ముందు హాజరుపరిచారు. సవతితల్లి తనను పట్టించుకోకపోవడం, ఆస్తి మొత్తం తన బిడ్డలకే రాసి ఇవ్వడం వల్లనే జైపాల్ రెడ్డి హత్యకు పాల్పడినట్లుగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు ప్రకటించారు.. నిందితుడు ఉపయోగించిన గొడ్డలి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

# 'అమ్మకు అక్షరాభ్యాసం' - తెలంగాణలో అద్భుత కార్యక్రమం



**ఆకాంక్ష :** రాష్ట్రంలో తొలిసారిగా 'అమ్మకు అక్షరాభ్యాసం' కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో ప్రారంభమైంది. కామారెడ్డి జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన 42,749 మంది మహిళలను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ కార్యక్రమ పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం పదండి. 'అమ్మకు అక్షరాభ్యాసం' – తెలంగాణలో అద్భుత కార్యక్రమం ఎక్కడైనా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించటం చూస్తాము. విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుంది అంటే దేవాలయాల్లో చిన్నారులకు పలకపై ఓనమాలు దిద్దించటం సహజంగా కనిపిస్తుంది. కానీ కామారెడ్డి జిల్లాలో ఇపుడు నిరక్షరాస్యులైన అమ్మలు పలకా బలపం పడుతున్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మహిళా సంఘాల్లో పండగ వాతావరణంలో అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రారంభం అయింది. నిరక్ష్యరాస్యతను నిర్మూలించేందుకు అధికారులు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆ వివరాలేంటో మీరూ చూడండి. వందశాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం తన చర్యల్ని వేగవంతం చేసింది. ఇందుకోసం రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా కామారెడ్డి జిల్లాలో 'అమ్మకు అక్షరాభ్యాసం' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. వయోజన విద్య విభాగానికి సంబంధించిన 'అమ్మకు అక్షరాభ్యాసం' కార్యక్రమాలను సైతం ఘనంగా నిర్వహిస్తున్నారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంకు అనుసంధానంగా మన రాష్ట్ర ప్రభుత్వం వయోజన విద్యలో ఈ కార్యక్రమాలను చేపడుతోంది. అందుకోసం స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో ఉన్న నిరక్షరాష్యులైన మహిళలకు అదే గ్రూపులోని అక్షరాస్యత గల మహిళలచే 'అమ్మకు అక్షరాభ్యాసం' అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంబించింది . ఈ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని 25 మండలాల్లో ఉన్న 17,194 స్వయం సహాయక సంఘాల్లోని 42,749 నిరక్షరాష్యులైన మహిళలను అక్షరాస్యులుగా చేసే దిశగా కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విద్యాధికారి ఎస్ రాజు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం సురేందర్, ఇరత అధికారులు.. స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లాలోని కొన్ని స్వయం సహాయక సంఘాల్లో నిరక్షరాస్య మహిళలకు చిన్నారులు ఓనమాలు దిద్దించారు. మరికొన్ని సంఘాలలో అధికారులు మహిళలకు అక్షరాలు నేర్పించారు. ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని అధికారులు చెప్పారు. అటు నిరక్ష్యరాసులు అయిన మహిళలు ఎంతో ఆసక్తిగా, ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దూకుడుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్



**తెలంగాణ :** తెలంగాణలో స్థిరాస్తి రంగం పుంజుకుంటూ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లో రిజిస్ట్రేషన్ల శాఖకు రూ. 3020 కోట్ల ఆదాయం లభించింది. గతేడాదితో పోలిస్తే 17.72% వృద్ధి సాధించడంతో.. ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్‌లు, ప్లాట్ల కొనుగోలు, విక్రయాలు పెరిగాయి .తెలంగాణలో స్థిరాస్తి రంగం మళ్లీ ఊపందుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండున్నర నెలల్లో రాష్ట్రంలో స్థిరాస్తి లావాదేవీలతో రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ప్రస్తుతం 17.72 శాతం వృద్ధి నమోదైంది. దీనితో ఈ రంగం పుంజుకుంటోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### గతేడాది పోలిస్తే గణనీయమైన వృద్ధి

2023, 2024లో జరిగిన శాసనసభ, లోక్ సభ ఎన్నికల ప్రభావంతో స్థిరాస్తి రంగం కొంత మందగించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్‌లు, ప్లాట్ల కొనుగోలు, విక్రయాలు పెరిగాయి.

### దస్తావేజుల పరంగా పెరుగుతున్న లావాదేవీలు

2024లో ఏప్రిల్, మే, జూన్ రెండు వారాల్లో 3.24 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2025లో అదే కాలంలో 3.37 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. అంటే దాదాపు నాలుగు శాతం వృద్ధి కనిపించింది.

### రిజిస్ట్రేషన్ల శాఖలో సేవల అభివృద్ధి

ప్రజలకు వేగవంతమైన, సులభమైన సేవలు అందించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చింది. స్లాట్ విధానం అమలు, అదనపు సబ్ రిజిస్ట్రార్ల నియామకం, సిబ్బంది పెంపు వంటి చర్యలు చేపట్టారు. ఇవన్నీ శాఖ పనితీరును మెరుగుపరిచాయి.

### ఆదాయం పెంచేందుకు విలువల సవరణ యోచన

రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువల ఆధారంగా ఆదాయాన్ని పెంచుకునే దిశగా కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం గత ఏడాది ప్రైవేట్ ఏజెన్సీతో సర్వే కూడా చేయించింది. కానీ దేశవ్యాప్తంగా మార్కెట్ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని తాత్కాలికంగా నిర్ణయం తీసుకోలేదు.

### హైదరాబాద్ పరిసరాల్లో వ్యత్యాసం

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మార్కెట్ ధరలతో పోలిస్తే రిజిస్ట్రేషన్ విలువలు తక్కువగా ఉన్నాయి. దీని వల్ల ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతున్నట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ధరల సవరణపై మళ్లీ చర్చ మొదలైంది.

### మార్కెట్‌పై ప్రభావం ఉంటుందా

స్థిరాస్తి రంగం ఇంకా పూర్తిగా స్థిరంగా లేనందున, విలువలు సవరించడం వల్ల మళ్లీ మందగింపు రావచ్చని కొంతమంది అధికారులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల తక్షణ సవరణ అవసరం లేదని వారు సూచించినట్టు సమాచారం.

### గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఆదాయం ఎలా ఉన్నది?

2024–25లో రెండు నెలల్లో మొత్తం ఆదాయం సుమారు 2565 కోట్ల రూపాయలు కాగా, 2025–26లో అదే కాలంలో అది 3020 కోట్ల రూపాయలకు చేరుకుంది. అంటే 450 కోట్లకు పైగా అదనపు ఆదాయం లభించింది.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు మరో గుడ్‌న్యూస్

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరో శుభవార్త
- ఇంటి నిర్మాణానికి మరో లక్షరూపాయల రుణం
- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన
- వారికి అదనంగా మరో రూ.లక్ష రుణం



**తెలంగాణ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు అదనంగా రూ.లక్ష రుణం ఇప్పించనుంది. ఇళ్లు నిర్మించుకునే స్థోమత లేనివారికి మహిళా సంఘాల నుంచి మరో లక్ష ఆర్థిక సాయం అందుతుంది. అంతేకాకుండా, లబ్ధిదారులకు 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి గ్రామ కార్యదర్శి, ఎమ్మార్వో కార్యాలయాల ద్వారా టోకెన్లు పొందాల్సి ఉంటుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇందిరమ్మ ఇళ్లు. దీనిలో భాగంగా సొంతిల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి స్థలం మాత్రమే కాక రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక దాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. నిర్మాణాలు కూడా మొదలయ్యాయి. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది. ఇదిలా ఉండగా తాజాగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరో శుభవార్త చెప్పారు. వారికి అదనంగా మరో రూ.లక్ష సాయం అందిస్తామని వెల్లడించారు. ఆ వివరాలు. తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ ఇళ్లపై కీలక ప్రకటన చేశారు. లబ్ధిదారులకు మరో శుభవార్త చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలతో పాటు అదనంగా మరో లక్ష రూపాయలు రుణం ఇప్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారులంతా ఎలాంటి ఆటంకాలు లేకుండా 400– 600 చదరపు అడుగుల్లోపు తమకు నచ్చినట్లు సొంతింటిని నిర్మించుకోవచ్చని తెలిపారు. ఇళ్లు కట్టుకునే స్థోమత లేని వారికి మహిళా సంఘాల నుండి అదనంగా మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం కూడా అందిస్తామని వెల్లడించారు. అయితే నేటి కాలంలో రూ.5లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయడం అంటే చాలా కష్టమైన పని. ప్రస్తుతం అన్నింటి ధరలు భారీగా పెరిగాయి. నిర్మాణ వ్యయం కూడా అందుకు తగ్గట్టుగానే పెరిగింది. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఒక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించుకుంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రతి లబ్ధిదారుడికి 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా ఇవ్వనున్నారు. అయితే ఫ్రీ ఇసుకు ఆఫర్ పొందాలంటే.. కచ్చితంగా గ్రామ కార్యదర్శి నుంచి ఆమోదం పొందాలి. ఆ తర్వాత దాన్ని తీసుకెళ్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వాల్సి ఉంటుంది. దీన్ని పరిశీలించిన ఎమ్మార్వో టోకెన్లు జారీ చేస్తారు. వీటిని తీసుకెళ్లి లబ్ధిదారులు వారి గ్రామానికి సమీపంలోని వాగుల్లో, ఇసుక రీచ్‌ల ద్వారా ఉచితంగా 8 ట్రాక్టర్ల ఇసుకను తీసుకోవచ్చు. అయితే ఇసుకు రవాణాకు అయ్యే ఖర్చును లబ్ధిదారులే భరించాల్సి ఉంటుంది.

# వారికి తెలంగాణ సర్కార్ భారీ శుభవార్త.



**తెలంగాణ :** మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్యకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తోంది. 'సీఎం ఓవర్సీస్ స్కాలర్ షిప్' ద్వారా ఎంపికైన 500 మంది విద్యార్థులకు రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. అర్హులైన విద్యార్థులు అమెరికా, యూకే వంటి దేశాల్లో చదువుకోవచ్చు. జులై 8, 2025 నుండి ఆగస్టు 7, 2025 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. మరి ఈ పథకానికి అప్లై చేయాలంటే ఏమేం డాక్యుమెంట్లు కావాలంటే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఓవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే.. మరోవైపు మెరుగైన సమాజ స్థాపనకు కృషి చేస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని పౌరులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. వందల కోట్ల రూపాయల ఖర్చుతో.. అత్యాధునిక సౌకర్యాలతో నూతన పాఠశాలలు ప్రారంభించడానికి రెడీ అయ్యింది. ఇదిలా ఉండగా తాజాగా రేవంత్ సర్కార్ కీలక ప్రకటన చేసింది. వారందరికీ రూ.20 లక్షల ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. మరి ఇంతకు ప్రభుత్వం నుంచి ఈ సాయం పొందేవారు ఎవరంటే. ఆర్థిక కారణాల వల్ల టాలెంట్ ఉన్న విద్యార్థులు ఎవరూ ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎం ఓవర్సీస్ పథకం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా పేద, మధ్య తరగతి మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో ఉచితంగా ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తుంది. వారు విదేశాల్లో చదువుకోడానికి అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. దీని ద్వారా అర్హులైన మైనారిటీ విద్యార్థులు.. ప్రపంచంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఉచితంగా చదువుకోవచ్చు. మైనారిటీల ఉన్నత చదువులకు సాయం చేయడం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన సీఎం ఓవర్సీస్ స్కాలర్ షిప్ ఫర్ మైనారిటీస్ పథకం కింద ఎంపికైన 500 మంది మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తారు. ఈ పథకానికి ఎంపికైన మైనారిటీ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో.. ప్రభుత్వం రూ. 20 లక్షలు లేదంటే విద్యార్థి అడ్మిషన్ లెటర్ మీద ఎంత ఫీజు ఉంటే అంత మొత్తం భరించడానికి రెడీ అవుతుంది. అంతేకాక వారు విదేశాలకు వెళ్లడానికి కావాల్సిన ఫ్లైట్ టికెట్‌ను కూడా ప్రభుత్వంమే ఉచితంగా అందస్తుంది. మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. దీనికి అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలి. దీనికి సంబంధించి అప్లికేషన్ లింక్ 8 జులై, 2025 న ప్రారంభం అవుతుంది. అప్లికేషన్లకు చివరి తేదీ ఆగస్టు 7, 2025 వరకు ఉంటుంది. ఈపథకానికి అప్లై చేసుకునేవారు తమ ఆధార్ కార్డు, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, ఫోన్ నంబర్, మార్కుల మెమో, మైనారిటీ సర్టిఫికేట్, పాస్ ఫోటోలు వంటివి అవసరం. ఈ పథకానికి అప్లై చేసుకుని ఎంపికైన విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, సింగపూర్, జపాన తదితర దేశాల్లో చదువుకునేందుకు అనుమతి లబిస్తుంది.

# ఈ పాఠశాలల్లో ఒక్క అడ్మిషన్ దొరికితే చాలు.

## వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరం లేదు.. లైఫ్ సెటిల్ అయినట్లే..

**తెలంగాణ :** తెలంగాణలో క్రీడా పాఠశాలల్లో 2025-26 సంవత్సరానికి ప్రవేశాలకు %బాయీ% దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్‌లోని ప్రాంతీయ పాఠశాలల్లో 4వ తరగతికి ఎంపికలు జరుగుతాయి. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి పాఠశాలలో 40 సీట్లు (20 బాలురు, 20 బాలికలు) ఉంటాయి. 9 రకాల శారీరక పరీక్షలకు 27 మార్కులు. సెప్టెంబర్ 2016–ఆగస్టు 2017 మధ్య జన్మించిన, 3వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు అర్హులు. భవిష్యత్తులో క్రీడాకారులుగా ఎదగడానికి, ఉద్యోగాలకు అవకాశం. తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగానికి కొత్త ఊపిరి పోస్తూ, యువ క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. క్రీడా పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (%బాయీ%) వెల్లడించింది. ఈ ప్రత్యేక విద్యా సంస్థలు విద్యార్థులకు అకడమిక్ బోధనతో పాటు.. క్రీడల్లో విశేష నైపుణ్యాలు పెంచుకునే అద్భుత అవకాశాన్ని కల్పిస్తాయి. రాష్ట్రంలో క్రీడా ప్రతిభను వెలికితీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తయారు చేయడమే ఈ చొరవ వెనుక ఉన్న ప్రధాన ఆశయం. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మూడు కీలక ప్రాంతీయ క్రీడా పాఠశాలలున్నాయి. మేడ్చల్ జిల్లాలోని హకీంపేట.. ఆదిలాబాద్ అండ్ కరీంనగర్. ఈ కేంద్రాలలో నాలుగో తరగతిలో ప్రవేశాలను కల్పిస్తారు. విద్యార్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, వారి క్రీడా సామర్థ్యం ఆధారంగా జరుగుతుంది. మండల స్థాయిలో ప్రారంభమై, జిల్లా, ఆపై రాష్ట్ర స్థాయిలలో పకడ్బందీగా క్రీడా సామర్థ్య పరీక్షలు నిర్వహించి, ప్రతిభావంతులను ఎంచుకుంటారు. ప్రతి క్రీడా పాఠశాలలో మొత్తం 40 సీట్లు అందుబాటులో ఉంటాయి, వీటిని బాలురకు 20, బాలికలకు 20 చొప్పున సమంగా కేటాయిస్తారు. ఇది బాలికలను కూడా క్రీడల్లో ప్రోత్సహించాలనే ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ పాఠశాలల్లో క్రీడా శిక్షణతో పాటు, సాధారణ విద్యాభ్యాసం కూడా అందించబడుతుంది, తద్వారా విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యపడుతుంది. విద్యార్థుల ఎంపికలో శారీరక సామర్థ్య పరీక్షలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. మొత్తం 9 రకాల పరీక్షలు ఉంటాయి, వీటిలో ఒక్కో అంశానికి 3 మార్కులు చొప్పున మొత్తం 27 మార్కులను కేటాయిస్తారు. మార్కులు కేటాయించే విధానం – సంతృప్తికరంగా ఉంటే 1 మార్కు, బాగుంటే 2 మార్కులు, మరియు అత్యుత్తమంగా ఉంటే 3 మార్కులు. శారీరక సామర్థ్య పరీక్షలు ఇలా ఉంటాయి. ఎత్తు, బరువు (ప్రాథమిక కొలమానాలు), 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్ , 800 మీటర్ల రన్నింగ్, 6, 10 మీటర్ల షటిల్ రన్ , మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్.

### అర్హతలు:

నాలుగో తరగతిలో చేరే విద్యార్థులు 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి. ప్రవేశం పొందే నాటికి (2024-25 విద్యా సంవత్సరంలో) మూడో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. దరఖాస్తు చేసుకునేటప్పుడు బోనఫైడ్, కుల ధ్రువపత్రాలు, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలి. శారీరక లోపాలున్నవారు: ఎముకలు విరిగినవారు, ఫ్లాట్ ఫీట్, దొడ్డి కాళ్లు, వెన్నెముక వంగి ఉన్నవారు అనర్హులుగా పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులున్నవారు అనర్హులుగా పరిగణించబడతారు. ఇది విద్యార్థుల దీర్ఘకాలిక ఆరోగ్యం, క్రీడా జీవితానికి భద్రత కల్పించడానికి ఉద్దేశించబడింది. క్రీడా పాఠశాలల్లో ప్రవేశం పొందడం ద్వారా విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు క్రీడల్లో విశేష నైపుణ్యాన్ని సాధిస్తారు. ఇది వారిని భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగడానికి మార్గం సుగమం చేస్తుంది. అంతేకాకుండా.. క్రమశిక్షణ, బృంద స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు వంటివి వారికి అలవడతాయి.. ఇది జీవితంలో విజయం సాధించడానికి కీలకమైన అంశాలు. ఈ నైపుణ్యాలతో భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మంచి ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉంటుందని విద్యా రంగ నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇక్కడ సీటు లభించాలంటే చాలా కష్టమైన పని అంటూ తల్లిదండ్రులు చెబుతున్నారు.



# అప్పులిచ్చి బలవంతగా వసూలు చేస్తే 5 ఏళ్ల జైలుశిక్ష, రూ.5 లక్షల జరిమానా

**ఆకాంక్ష:** చాలా మందికి అప్పులు ఇచ్చే అలవాటు ఉంటుంది. అయితే ఇచ్చిన డబ్బును తిరిగి ఇవ్వకపోతే వారిని ఇబ్బంది పెడుతూ.. వారికి చుక్కలు చూపించే అలవాటు కూడా ఉంటుంది. అయితే అచ్చంగా ఇలాంటి వాళ్లకే షాక్ ఇస్తూ తమిళనాడు సర్కారు సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా బలవంతంగా రుణాలు వసూలు చేస్తే.. ఇక నుంచి 5 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా విధిస్తామని చెబుతోంది. ఇందుకు సంబంధించిన బిల్లుకు తాజాగా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవి ఆమోదం తెలిపారు. సాధారణంగానే అనేక మంది అప్పులు ఇస్తూ.. వాటిపై వడ్డీలు వసూలు చేస్తూ జీవిస్తుంటారు. మన దగ్గరే ఉంటే డబ్బు పెరగదని భావిస్తూ ఇలా తెలిసిన వాళ్లకు, తెలియని వాళ్లకు డబ్బులు ఇస్తుంటారు. ఆపై వారి కట్టలేని పరిస్థితి ఉంటే బలవంతంగా వారి వద్ద నుంచి వసూలు చేస్తుంటారు. కొన్నిసార్లు వారిచ్చిన డబ్బుకు సరిపడే ఆస్తిని కూడా స్వాధీనం చేసుకుంటారు. ఇలాంటి వారికే తమిళనాడు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ముఖ్యంగా బలవంతంగా రుణాలు వసూళ్లు చేస్తే కఠిన శిక్షలు వేసేందుకు సిద్ధం అయింది. బెదిరించి మరీ అప్పులు వసూలు చేసినట్లు తేలితే.. ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా విధించబోతున్నట్లు సర్కారు వివరించింది. ఇటీవలే ఇందుకు



సంబంధించిన బిల్లును ప్రవేశ పెట్టగా.. తాజాగా ఈ బిల్లుకు గవర్నర్ ఆర్.ఎన్ రవి ఆమోదం తెలిపారు. తమిళనాడులో ఇకపై బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని సర్కారు తెలిపింది. రుణగ్రహీతలను వేధించడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడానికి ఉద్దేశించిన కీలక బిల్లుకు గవర్నర్ ఆర్.ఎన్. రవి తాజాగా ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలు అప్పులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న రుణదాతల నుంచి తీవ్రమైన వేధింపులను ఎదుర్కొంటున్నట్లు ఇటీవలే పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని కొన్ని ఫైనాన్స్ సంస్థలు బెదిరింపులకు పాల్పడుతున్నాయని చెప్పారు. అప్పులు కట్టమని బలవంతం చేస్తున్నారని ప్రజలు వివరించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్.. ఏప్రిల్ 26వ తేదీన ఒక కొత్త బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పు ఇచ్చిన సంస్థలు ఎవరినీ బెదిరించకూడదని, బలవంతంగా డబ్బు వసూలు చేయకూడదని ఆయన అన్నారు. అయితే డీఎంకే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'తమిళనాడు నిషేధిత బలవంతపు రుణ వసూలు బిల్లు 2024'కు గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో.. ఇప్పుడు ఇది చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం అప్పు ఇచ్చిన సంస్థలు అప్పు తీసుకున్న వారిని లేదా వారి కుటుంబ సభ్యులను బెదిరించకూడదు. వారి ఆస్తులను స్వాధీనం చేసుకోకూడదు. అలా చేస్తే 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధించబడుతుంది. అలాగే ఎవరైనా బలవంతంగా అప్పు వసూలు చేయడం వల్ల ఆత్మహత్య చేసుకుంటే, అప్పు ఇచ్చిన సంస్థే ఆత్మహత్యకు కారణమని భావిస్తారు. ఇలాంటి కేసుల్లో నిందితులకు బెయిల్ కూడా ఇవ్వరు. ఈ చట్టం రుణగ్రహీతలకు రక్షణ కల్పించడమే కాకుండా, రుణ వసూలు పద్ధతులలో పారదర్శకతను, చట్టబద్ధతను తీసుకువస్తుంది.

### విమానం కూలిన ఘటనలో అంతా మృతి.. ఒకే ఒక్కడు బతికాడు!

ఈ బిల్లుతో పాటు, 'తమిళనాడు పంచాయతీలు (రెండో సవరణ) బిల్లు 2024'కు కూడా గవర్నర్ ఆమోదం తెలిపారు. ఇది పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన కొన్ని నిబంధనలను సవరించడానికి ఉద్దేశించబడింది. రెండు బిల్లుల ఆమోదంతో రాష్ట్రంలో పరిపాలన, పౌర సంబంధిత విషయాలలో మరిన్ని సంస్కరణలకు మార్గం సుగమం అయినట్లయింది. బలవంతపు వసూళ్ల నివారణ చట్టం, రుణ సంక్షోభంలో కూరుకుపోయిన ఎంతో మందికి ఊరటనిస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇది రుణ వసూళ్ల ప్రక్రియలో మానవత్వాన్ని, చట్ట పాలనను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

# వాట్సాప్‌కు పోటీగా ఎక్స్-చాట్ తీసుకొస్తున్నారంట

**ఆకాంక్ష :** ఎలాన్ మస్క్ ఓ సంచలనం. ఆయన ఏం చేసినా అదో సంచలనం. అయితే.. వాట్సాప్ , ఇన్‌స్టాగ్రామ్ (×nstagram), టెలిగ్రామ్ వంటి యాప్‌లకు పోటీగా మరో సంచలనాన్ని తీసుకొచ్చాడు. ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ ( WhatsApp )కు పోటీగా ఎక్స్ యాప్ ఇప్పుడు ఎక్స్ చాట్ ( XChat )ను తీసుకొచ్చే ప్లాన్ షురూ చేశాడు. ఈ ఎక్స్ చాట్ తన వినియోగదారులకు అంతరాయం లేని, సురక్షితమైన మెసేజింగ్ అనుభవాన్ని అందిస్తామని ఛాలెంజ్ చేస్తున్నాడు. అయితే.. వాట్సప్‌కు పోటీగా వచ్చిన ఈ ఎక్స్ చాట్ యాప్‌లో స్పెషల్ ఫీచర్లేంటో చూద్దాం. ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ యాప్‌లో కొత్తగా ఎక్స్ చాట్ (XChat) పేరుతో చాట్ ఇంటర్ ఫేస్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఎక్స్ చాట్ అనేది ఇన్-యాప్ డైరెక్ట్ మెసేజింగ్ ఫీచర్. ఇది వాట్సాప్ (, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ మాదిరిగానే నిరంతరాయంగా చాట్ చేసుకునే వీలు కల్పిస్తుంది. ఈ ఎక్స్ చాట్‌లో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్, డిసప్పియరింగ్ మెసేజెస్, ఆడియో/ వీడియో కాల్స్ వంటి లేటెస్ట్ ఫీచర్లను హైలైట్ చేస్తూ ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా వివరాలు ప్రకటించారు. XChat అనేది – యూజర్ల కోసం డెవలప్ చేసిన ఓ కొత్త ఫీచర్. ఇది ఇప్పటికే ఉన్న ప్లాట్‌ఫామ్ డైరెక్ట్ మెసేజింగ్ సిస్టమ్‌పై బిల్డ్ అవుతోంది. సెక్యూర్ కనెక్షన్స్ కోసం ఎండ్ టూ ఎండ్ ఎన్‌క్రిప్షన్ అందిస్తుంది. కొంత టైమ్ తర్వాత మెసేజ్‌లు ఆటోమేటిక్‌గా డిసప్పియర్ అయిపోతాయి. ఏ టైప్ ఫైల్స్ అయినా షేర్ చేసుకోవచ్చు. ఫోన్ నంబర్ అవసరం లేకుండా ఆడియో, వీడియో కాల్స్ మాట్లాడొచ్చు. ఇన్‌స్టంట్ మెసేజింగ్ స్పేస్‌లో ఈ ఫీచర్లతో వస్తున్న ఎక్స్ చాట్, వాట్సాప్ (%ఔష్టఫ్‌రాాజూజూ%)కి బలమైన పోటీ ఇవ్వనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం బీటా టెస్టింగ్‌లో ఉన్న ఈ అప్‌డేటెడ్ మెసేజింగ్ ఇంటర్ ఫేస్‌ను పరిమిత సంఖ్యలో యూజర్లకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఎక్స్ చాట్‌లో ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్, ఫైల్ షేరింగ్, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్ వంటి




అధునాతన మెసేజింగ్ ఫీచర్లు ఉన్నాయని తెలిపింది. ఈ అప్‌గ్రేడ్ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ మల్టీపర్పస్ కమ్యూనికేషన్ హబ్‌గా ఎక్స్‌ను అభివృద్ధి చేయాలన్నదే మస్క్ ఆలోచనగా కనబడుతోంది.

### సబ్‌స్క్రిప్షన్ వెర్షన్ అవసరం!

ఎక్స్ చాట్ ప్రస్తుతం బీటా టెస్టింగ్‌లో ఉంది. ఇది త్వరలో ఎక్స్ యొక్క పెయిడ్ చందాదారులకు అందుబాటులోకి రానుంది. అయితే.. ఈ ఎక్స్ చాట్ ఫీచర్లను ఉపయోగించడానికి సబ్‌స్క్రిప్షన్ వెర్షన్‌ను పొందాల్సి ఉంటుంది. పరిమిత ఫీచర్లతో ఎక్స్ చాట్‌ను ఫ్రీ టైర్ యూజర్లకు అందుబాటులోకి తెస్తారా లేదా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గానే ఉంది. అసలు ఈ ఎక్స్ చాట్‌కు సంబంధించి ఎలాన్ మస్క్ ఆలోచనలు ఏంటో ఎవ్వరికీ అర్థం కావట్లేదు. మున్ముందు అనేక అంశాలపై స్పష్టత రానుంది.

# తెలంగాణలో కొత్తగా మరో ఆర్టీసీ బస్ డిపో

- తెలంగాణ ఆర్టీసీ బలోపేతం
- ప్రజారవాణాకు ప్రాధాన్యత
- కొత్తగా ఆర్టీసీ బస్సు డిపోకు శంకుస్థాపన
- తెలంగాణ ఆర్టీసీ డిపో

**ఆకాంక్ష :** తెలంగాణ ప్రభుత్వం బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రజారవాణాను మెరుగుపరచడానికి కొత్త బస్సులు, డిపోలు, బస్ స్టేషన్ల ఆధునీకరణ, నియామకాలు చేపడుతోంది. ఇందులో భాగంగా.. నేడు ములుగు జిల్లా ఏటూరునాగారంలో రూ.4.5 కోట్లతో 99వ ఆర్టీసీ డిపోకు శంకుస్థాపన చేశారు. ఈ డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి. మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన ప్రజా రవాణా అందించడమే తమ లక్ష్యమని రవాణాశాఖ మంత్రి పొన్నం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రజా రవాణాను మెరుగుపరచడం, మారుమూల ప్రాంతాలకు కూడా అనుసంధానాన్ని కల్పించడం, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడం లక్ష్యంగా పలు చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కొత్త బస్సుల కొనుగోలు, బస్సు డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ల ఆధునీకరణ, అలాగే సిబ్బంది నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. పాతబడిన బస్సుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన, పర్యావరణ హితమైన బస్సులను ప్రవేశపెడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్ కండిషన్డ్ బస్సులు, స్లీపర్ బస్సులు, విద్యుత్ బస్సులను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇది ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తూనే.. కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుంది. ప్రజారవాణాను మరింత విస్తృతం చేయడానికి ఆర్టీసీ కొత్త బస్సు డిపోలను ఏర్పాటు చేస్తోంది. తాజాగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో 99వ ఆర్టీసీ డిపోకు నేడు శంకుస్థాపన చేశారు. రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరునాగారం ప్రజలకు రవాణా కష్టాలను తీర్చనున్నారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ట్విట్టర్ వేదికగా వివరాలు వెల్లడించారు. 'నేడు ములుగు జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపోకు శంకుస్థాపన సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ బస్సు డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరు నాగారంలో బస్సు డిపో నెలకొల్పడంతో అక్కడి ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో కూడా ప్రజా రవాణాను మెరుగుపర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులు ,కొత్త డిపోలు,కొత్త బస్ స్టేషన్‌ల అభివృద్ధి ,కొత్త నియామకాలు చేపడుతుంది.' అని పొన్నం ట్వీట్ చేశారు. బస్సు డిపోలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా బస్ స్టేషన్ల ఆధునీకరణపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రయాణికులకు మెరుగైన వెయిటింగ్ రూమ్‌లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.

### 25 ఏళ్ల కల..

ఏటూరునాగారంలో బస్సు డిపో నిర్మాణానికి కేసీఆర్ సర్కారు హయాంలోనే ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. కానీ వివిధ కారణాల రీత్యా డిపో ఏర్పాటు దిశగా అడుగులు ముందుకు పడలేదు. మంత్రి సీతక్క చొరవతో ఇప్పుడు డిపో ఏర్పాటు కానుంది. బస్సు డిపో ఏర్పాటు కోసం దాదాపు పాతికేళ్ల క్రితమే ఏటూరునాగారంలోని ఆకులవారి ఘనపురంలో పంచాయతీ ఆఫీసు పక్కనే సుమారు 4 ఎకరాల సలాన్ని కేటాయించడం గమనార్హం.

### పెరుగుతున్న కనెక్టివిటీ

163వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఏటూరునాగారం మండలంలోని ముల్లె కట్ట వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణం చేపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం, బీజాపూర్‌తోపాటు.. విశాఖపట్నం నుంచి ఏటూరునాగారానికి రాకపోకలు పెరిగాయి. దీంతో ఏటూరునాగారం బస్సు డిపో ఏర్పాటు చేయాల్సిన అవసరం పెరిగింది.



## 'ఇంతందంగా ఉన్నావే ఎవరే నువ్వు'..



**ఆకాంక్ష :** వరంగల్ జిల్లాలోని ముత్తోజిపేటలో ఒక కోతికి అద్దం దొరికింది. అది తన ప్రతిబింబాన్ని చూసి విస్మయానికి గురైంది. అనంతరం తన రూపాన్ని పదేపదే తిలకిస్తూ మురిసిపోయింది. దాదాపు గంటసేపు తన సౌందర్యాన్ని ఆస్వాదించిన వానరం, అద్దాన్ని వదిలి వెళ్లిపోయింది. మనుషులలో కనిపించే స్వీయ ఆరాధన జంతువులలో కూడా ఉంటుందని ఈ వీడియో నిరూపించింది. ఈ ఆశ్చర్యకర సంఘటనను సెల్‌ఫోన్లలో బంధించిన ప్రజలు సోషల్ మీడియాలో విడుదల చేయడంతో.. అది విపరీతంగా వైరల్ అయింది. అద్దంలో చూసి మురిసిపోతున్న కోతి ప్రస్తుత డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలు మన నిత్యజీవితంలో ముఖ్య భాగమైపోయాయి. వింతైన, ఆశ్చర్యకరమైన దృశ్యాలు నిత్యం అందులో కనిపిస్తూ ఉంటాయి. వీటిలో జంతువులకు సంబంధించిన వీడియోలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వాటి చిలిపి చేష్టలు, ఊహించని ప్రవర్తన చూపరులకు ఆనందాన్ని పంచుతాయి. ఇటీవల వరంగల్ జిల్లాలో ఇలాంటి ఒక అసాధారణ సంఘటన వెలుగు చూసింది. ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఓ కోతికి పగిలిన అద్దం ఒకటి దొరకగా.. అది తన ప్రతిబింబాన్ని చూసి మురిసిపోయిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో ఈ అద్భుత దృశ్యం కనిపించింది. నగర ప్రాంతాల్లో సంచరించే ఒక కోతికి రోడ్డు పక్కన పడి ఉన్న ఒక అద్దం భాగం దొరికింది. దానిని జాగ్రత్తగా తీసుకువెళ్లి.. ఓ గోడపై ఆసీనమైంది. అనంతరం అందులోని తన ప్రతిరూపాన్ని గమనించింది. తొలిసారిగా తన రూపాన్ని చూసుకున్న ఆ వానరం, ముందుగా కొంత ఆశ్చర్యానికి లోనయింది. అద్దంలో తనను చూస్తూ.. మరొక వానరం ఎదురుగానే ఉందనుకొని కాసేపు గందరగోళానికి గురయ్యింది. ఆ తర్వాత.. అందులో కనిపించేది తన స్వరూపమేనని అర్థం చేసుకున్నట్లుగా.. అది తన రూపాన్ని పదేపదే చూసుకుంటూ ఆనందంగా మురిసిపోయింది. మనుషులకే కాదు.. మూగ జీవులకు కూడా తమ రూపాన్ని తరచుగా చూసుకోవాలనే ఆసక్తి ఎలా ఉంటుందో ఈ ఘటన స్పష్టం చేస్తుంది. ఆ వానరం తనను తాను చూసుకుంటూ నవ్వడం, వింత శబ్దాలు చేయడం, తన ముఖాన్ని పలు భంగిమల్లో చూసుకోవడం వంటి చేష్టలు చేసింది. దాదాపు ఒక గంట పాటు అద్దంలో తన అందాన్ని తనివితీరా చూసుకున్న ఆ కోతి.. అనంతరం ఆ అద్దాన్ని అక్కడే విడిచిపెట్టి తన దారిన వెళ్ళిపోయింది. ఆ వానరం చేస్తున్న ఈ అసాధారణ చేష్టలను చూసిన స్థానిక ప్రజలు విస్మయానికి గురయ్యారు. కొందరు వెంటనే తమ ఫోన్లలో ఆ దృశ్యాలను బంధించారు. అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. దీంతో ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించింది. ఎక్కడ చూసినా ఈ వీడియో గురించే చర్చ. ఈ వీడియోను చూసిన నెటిజన్లు తమదైన శైలిలో వ్యాఖ్యానిస్తూ.. ఈ వానరం మానవుల స్వభావాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. 'ఇది నిజంగా అద్భుతం!', 'జంతువులకు కూడా సౌందర్య స్పృహ ఉంటుందా?' వంటి అనేక ప్రశ్నలు, వ్యాఖ్యానాలు వీడియోకు చేర్చబడ్డాయి

## నాడు ఒకే ఒక్క విద్యార్థిని.. నేడు అదే స్కూలుకు బ్రాండ్ అంబాసిడర్..!



**ఆకాంక్ష :** నాడు స్కూలు లో ఒకే ఒక విద్యార్థిని.. ఒక్క విద్యార్థితో నడుస్తున్న ఆ ప్రభుత్వ పాఠశాలను మూతపడకుండా కాపాడి నిలిపింది. నేడు అదే పాఠశాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. నాడు ఆ పాఠశాలలో ఒకే ఒక విద్యార్థిని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో ఆ పాఠశాలకు మహర్దశ కలిగించింది. ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ ఆ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను తీర్చిదిద్దారు. దీంతో బడిబాట కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు గ్రామస్తులను ఒప్పించి 12 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడంతో ఆ పాఠశాలకు పూర్వవైభవం సంతరించుకుంది. ఆ పాఠశాలలో చదివే విద్యార్థినిని బ్రాండ్ అంబాసిడర్‌గా స్కూలు గోడలపై చిత్రాన్ని సైతం తీర్చిదిద్దారు. ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలకు జిల్లా కలెక్టర్ సహకారంతో మహర్దశ సంతరించుకుంది. గత సంవత్సరం ఒకే ఒక విద్యార్థినితో నడిచిన పాఠశాల నేడు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠశాల గోడలపై పలు చిత్రాలను వేయించారు. కోతుల బెడద నుంచి కాపాడేందుకు స్కూల్ గోడలపై సోలార్ ఫెన్సింగ్ వేయించారు. కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పాఠశాలలో ప్రారంభం రోజు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు కలిసి 12 మంది విద్యార్థులను చేర్పించారు. నారపనేనిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం ఒకే ఒక విద్యార్థినితో ఒకే ఒక టీచర్ తో పాఠశాలను నడిపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయకూడదని ఆదేశాలు ఇవ్వటంతో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో గ్రామస్తుల సహకారంతో 12 మంది విద్యార్థులను చేర్పించడం జరిగిందని విద్య శాఖ అధికారి తెలిపారు. గ్రామంలోని విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు ఆకర్షితులవటంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరత ఏర్పడింది. జిల్లా కలెక్టర్ సహకారంతో పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు దీంతో గ్రామస్తులు సహకారంతో 12 మంది విద్యార్థులను స్కూల్లో చేర్పించడం జరిగిందని అధికారులు తెలిపారు. మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేకపోయినా తమ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఉద్దేశంతోటే కుమార్తె చేర్పించామని విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. ఒక్కరి కోసం అయినా స్కూలును నడిపించాలని మీడియా ద్వారా పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో జిల్లా కలెక్టర్ సహకారంతో స్కూలును నడిపించారని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లా కలెక్టర్ సహకారంతో 12 మంది విద్యార్థులు పాఠశాలలో నూతనంగా చేరటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాలలో గత సంవత్సరం ఒక్కదానినే నాలుగవ తరగతి చదువుకున్నానని విద్యార్థిని తెలిపింది. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యను అందిస్తారని తెలిపింది. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో తమ స్కూలును కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించారని, దానివలన ఈ సంవత్సరం ప్రారంభంలో మరో 11 మంది విద్యార్థులు కొత్తగా పాఠశాలలో చేరారని తెలిపింది. కొత్తగా విద్యార్థుల చేరటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.